

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 445 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 14 జూన్ 2025 | వెల : 4/-

*ఏదైనా ఒక ఇంటర్నేషన్ స్కూల్‌లో ట్యూషన్ ఫీజు ఏడాదికి ఒకరికి రూ.7 నుండి 8 లక్షల మధ్య ఉందని, ఇక యూనిఫారాలు, పుస్తకాలు, ప్రైవేట్ ట్యూషన్లు, చదువుకు సంబంధించిన ఇతర ఖర్చులన్నీ కలిపితే %-% సంవత్సరానికి మరో రూ. 2 నుండి 4 లక్షల వరకు అవుతుందని అంకుర్ ఝువేరీ పేర్కొన్నారు. ఒక విద్యా సంవత్సరానికి మొత్తం ఖర్చు దాదాపుగా రూ.12 లక్షలు అవుతోందని చెప్పారు. ఝువేరీ మరికొన్ని ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ రూ.12 లక్షలకు అదనంగా కోచింగ్ / పాఠ్యేతర కార్యకలాపాలు, దుస్తులు, పుట్టినరోజు పార్టీలు, హాలిడే ఖర్చులు మొదలైనవి కూడా నెలకు రూ.8000%-%10,000 (ఏడాదికి రూ.1 లక్ష) చొప్పున కలిపితే, మొత్తం వార్షిక వ్యయం రూ.13 లక్షలు అవుతుందని తన పోస్టులో అంచనా కట్టారు.*



# పిల్లల పెంపకం.. చాలా కాస్ట్లీ

- నగరాలూ పట్టణాల్లో పెరిగిన వ్యయం
- ఒకరి కోసమే ఏడాదికి రూ.13 లక్షలు
- చదువుకు కనీసం రూ.8 లక్షలు.. మిగతా ఖర్చులు రూ.5 లక్షలు
- బడులు తెరిచేవేళ చర్చకు తెరలేపిన లింక్డ్ఇన్ పోస్టు
- 'ఒకరికి ఏడాదికి రు.13 లక్షలు'

ఏదైనా ఒక ఇంటర్నేషన్ స్కూల్‌లో ట్యూషన్ ఫీజు ఏడాదికి ఒకరికి రూ.7 నుండి 8 లక్షల మధ్య ఉందని, ఇక యూనిఫారాలు, పుస్తకాలు, ప్రైవేట్ ట్యూషన్లు, చదువుకు సంబంధించిన ఇతర ఖర్చులన్నీ కలిపితే %-% సంవత్సరానికి మరో రూ. 2 నుండి 4 లక్షల వరకు అవుతుందని అంకుర్ ఝువేరీ పేర్కొన్నారు. ఒక విద్యా సంవత్సరానికి మొత్తం ఖర్చు దాదాపుగా రూ.12 లక్షలు అవుతోందని చెప్పారు. ఝువేరీ మరికొన్ని ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ రూ.12 లక్షలకు అదనంగా కోచింగ్ / పాఠ్యేతర కార్యకలాపాలు, దుస్తులు, పుట్టినరోజు పార్టీలు, హాలిడే ఖర్చులు మొదలైనవి కూడా నెలకు రూ.8000%-%10,000 (ఏడాదికి రూ.1 లక్ష) చొప్పున కలిపితే, మొత్తం వార్షిక వ్యయం రూ.13 లక్షలు అవుతుందని తన పోస్టులో అంచనా కట్టారు. ఈ లెక్కలన్నీ కూడా తన పైపై అంచనాలు మాత్రమే అని అంగీకరిస్తూ, 'నేనింకా ఏమైనా మిస్ అయ్యానేమో తల్లిదండ్రులు చెప్పాలి' అని ఝువేరీ నెటిజనుల అభిప్రాయాన్ని కోరారు. తన పోస్టుపై వ్యతిరేకత వ్యక్తం అవుతుందేమోనని భావించిన ఝువేరీ, - మిగతా 3లో



## మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి

- తెలంగాణ అన్ స్టాపబుల్... ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్
- రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రండి
- ప్రతి భాగస్వామ్యం లావాదేవీ కాదు... అది ఒక మార్పు
- 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

హైదరాబాద్

దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ 2025'ను - మిగతా 3లో

## విద్యా ప్రమాణాల పెంపే మా లక్ష్యం

- విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్..
- ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం
- ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ
- ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదు
- రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నాం



హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తు న్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా - మిగతా 3లో



## అందుకే నాకు మంటలు అంటుకోలేదు

- విమాన ప్రమాద మృత్యుంజయుడు విశ్వాస్
- "నేను విమానం నుంచి దూకలేదు
- టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది
- నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా



## ఎయిరిండియా పెను విషాదం.. డీజీసీఏ కీలక నిర్ణయం

- తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలి
- ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలి

## పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తం సీఆర్పీఎఫ్




- సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలు సేవలను మరువలేం
- ఉగ్రవాద మావోయిస్టుల నిర్మూలనలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం
- అత్యాధునిక ఆయుధాలను అందిస్తాం.
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.
- జంషెడ్ పూర్ లో సీఆర్పీఎఫ్ నూతన భవనాలను ప్రారంభించిన బండి సంజయ్

హైదరాబాద్

జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని ఉగ్ర వాదం, వేర్పాటువాదం ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదంతోపాటు మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ బలగాలు చూపుతున్న తెగువ అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో - మిగతా 3లో



## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం

- సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది
- బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం"
- రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

- సోమవారం పొద్దున్నే రండి
- ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో ఓ సారి ఈడీ ఎదుట కూడా హాజరయ్యారు.
- చాలా కాలం తర్వాత గత నెలలో నోటీసులు ఇచ్చారు.



హైదరాబాద్

ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. ఇంతకు ముందుఓ సారి నోటీసులు జారీ చేసినా.. తాను విదేశీ పర్యటనకు వెళు తున్నానని రాలేనని.. వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని చెప్పారు. ఆ మేరకు ఏసీబీ అధికారులు ఇప్పుడు నోటీసులు జారీ - మిగతా 3లో



## పరిస్థితి చేయిదాటకముందే ఒప్పందానికి రండి..

- దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదు
- తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నాం
- ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు

# పరిస్థితి చేయిదాటకముందే ఒప్పందానికి రండి

ఇరాన్‌తో అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఇప్పటికే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా అణు ఒప్పందంపై ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని హెచ్చరించారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని ఇరాన్‌కు ట్రంప్ సూచించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నామని గుర్తుచేశారు. తమతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎన్నిసార్లు సూచించినా టెహ్రాన్ అంగీకరించలేదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, అందులో చాలామటుకు ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని ట్రంప్ వెల్లడించారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఇజ్రాయెల్‌కు తెలుసని, ఆ తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.

ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, భారీ విధ్వంసం జరిగిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మారణహోమం మరింత దారుణంగా మారడానికి కొంత సమయం పడుతుందని, పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ తమతో అణు ఒప్పందం చేసుకోవాలని సూచించారు.



తాను చెప్పినట్లు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవని తెలిపారు. కాగా ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న తాజా ఉద్రిక్తతలవల్ల పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హుస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బఘేరి కూడా మరణించారు. ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు శుక్రవారం ప్రకటించారు.

## ఎయిరిండియా ప్రమాదం.. దొరికిన బ్లాక్ బాక్స్



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్(గుజరాత్) ఎయిరిండియా విమాన ప్రమాద విచారణలో పురోగతి చోటు చేసుకుంది. ఘటనా స్థలం నుంచి బ్లాక్ బాక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో మరిన్ని కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. అంతకు ముందు.. బ్లాక్‌బాక్స్ దొరికిందంటూ ప్రచారం జరగ్గా.. అధికారులు కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ఎయిరిండియా బోయింగ్ 787-8 విమానం కూలిన బీజే మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై ఆరంజె కలర్‌లో ఉన్న బ్లాక్ బాక్స్ లభ్యమైంది. ఏ171 బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంనతరం, బ్లాక్ బాక్స్‌ను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఈ బ్లాక్ బాక్స్‌లో సీవీఆర్, ఎఫ్‌డీఆర్ భాగాలుంటాయి. వీటిల్లో విమాన డేటా రికార్డింగ్, వేగం, ఎత్తు గురించి తెలుసుకునే అవకాశం ఉంది. సీవీఆర్‌లో రికార్డయిన చివరి రెండు గంటల పైలెట్, కోపైలెట్‌ల మధ్య సంభాషణ వినొచ్చు. గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలి.. పేలిపోయింది. ఘటనలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు జనావాసాలపై కూలి మరో 24 మంది మొత్తం 265 మంది మరణించారు. విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు ఈ కేసును ప్రత్యే బృందం దర్యాప్తు జరుపుతోంది.

## అమెరికాలో తప్పిన ఘోర విమాన ప్రమాదం

### ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపు తప్పిన విమానం




**న్యూ ఢిల్లీ :** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం తప్పింది. బోస్టన్‌లోని లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వేపై ఓ విమానం అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. జెట్‌బ్లూ సంస్థకు చెందిన 312 విమానం షికాగో నుంచి బోస్టన్‌లోని లోగాన్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై జెట్‌బ్లూ సంస్థ స్పందించింది. విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి పక్కకు దూసుకెళ్లినట్లు పేర్కొంది. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు.

## దశాబ్దాల శత్రుత్వం.. 'అణుబూచి' సాక్షిగా భగ్గు మంది



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్ అన్నంత పని చేసింది. ఇరాన్‌పై దాడి చేస్తామంటూ గత కొన్నాళ్లుగా చెప్పుకొచ్చిన టెల్ అవీవ్.. శుక్రవారం ఇరాన్‌లోని అనుమానాస్పద అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. ఐఆర్‌జీసీ అధిపతి మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, న్యూక్లియర్ సైంటిస్టు డాక్టర్ ఫెరెయుద్దీన్ అబ్బాసీ, షహీద్ బెష్తీ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ, డీన్ డాక్టర్ అబ్దుల్ హమీద్ మినౌచెహర్ తదితర ప్రముఖులను మట్టుబెట్టింది. అసలు ఈ రెండు దేశాలకు ఎందుకీ శతృత్వం ఎప్పటి నుంచి ఇది నడుస్తోంది?

**దశాబ్దాల శత్రుత్వం**

ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వం ఈనాటిది కాదు.. దశాబ్దాల కాలం నుంచి కొనసాగుతోంది. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను ఇరాన్ ప్రధాన శత్రువులుగా గుర్తించింది. అయితే, ఇది ఇరాన్ చివరి షా మహ్మద్ రెజా పహ్లా నిర్ణయం మాత్రమే. ఆ తర్వాతి కాలంలోనూ ఆ శత్రుత్వం కొనసాగింది. టెహ్రాన్ అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తోందని ఇజ్రాయెల్ గత 20 ఏళ్లుగా ఆరోపిస్తూనే ఉంది. అయితే శాంతియుత ప్రయోజనాల కోసమే అణు కార్యక్రమం చేపడుతున్నట్లు ఇరాన్ చెప్పుకొస్తోంది. మరోవైపు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఏఈఏ) మాత్రం ఇరాన్ దగ్గర అణ్వాయుధాల ఉత్పత్తికి తగినంత యురేనియం నిల్వలు ఉన్నట్లు గతంలోనే హెచ్చరించింది. 2003 వరకు ఆ దేశం వ్యవస్థీకృత అణ్వాయుధ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐఏఈఏ తోపాటు పాశ్చాత్యదేశాలు కూడా నొక్కి చెప్పాయి. ఇరాన్ మాత్రం.. అలాంటిదేమీ లేదని చెబుతూనే.. అణ్వాయుధాల తయారీకి అవసరమైన యురేనియం నిల్వలను అభివృద్ధి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశం నుంచి ముప్పు పొంచి ఉందని గ్రహించిన ఇజ్రాయెల్.. అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులకు దిగింది.

**బలహీన పడిన యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్**

గతంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడులకు దిగనప్పటికీ.. 40 ఏళ్లుగా ఆ దేశంతో పరోక్షంగా యుద్ధం చేస్తూనే ఉంది. ఉగ్రవాద అనుబంధ గ్రూప్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి.. ఇజ్రాయెల్‌పైకి ఉసిగొల్పుతోంది. గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హూతీలు, ఇరాక్, సిరియాలో మిలిషియా సంస్థలు ఆ కోవకు చెందినవే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు దాడి చేసిన తర్వాత 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' క్రమంగా బలహీనపడటం మొదలైంది. హమాస్ ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించి.. వారి స్థావరాలను నేలమట్టం చేసింది. సొరంగాలను సైతం వదల్లేదు. వారికి మద్దతుగా లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా దాడులకు పాల్పడ గా.. వారి మౌలిక వసతులను సైతం ఇజ్రాయెల్ దెబ్బతీసిం ది. ఈ తరహా చర్యలతో ఉగ్రనెట్‌వర్క్ బలహీన పడింది.

**ఇప్పటికే ఆలస్యమైందా?**

ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని ఎప్పుడో గ్రహించిన ఇజ్రాయెల్.. అనువైన సమయం కోసం వేచి చూసింది. ఓ వైపు ఉగ్రనెట్‌వర్క్ బలహీనపడటం, మరోవైపు అణు కార్యక్రమానికి సంబంధించి అమెరికా చేస్తున్న ప్రతిపాదనలను ఇరాన్ పదే పదే తిరస్కరించడం ఇజ్రాయెల్‌కు బాగా కలిసి వచ్చాయి. ఈ సమయంలో దాడి చేస్తే, అమెరికా నుంచి ఇరాన్‌కు మద్దతు ఉండదు. పైగా, పరోక్షంగా అగ్రరాజ్యం ఇజ్రాయెల్‌కు సాయం చేస్తుంది. వీటితోపాటు టెహ్రాన్ భారీ మొత్తంలో యురేనియం నిల్వలను సమకూర్చుకోవడం ఇజ్రాయెల్‌ను ఒకింత భయానికి గురి చేసింది. అణ్వాయుధాలను ఉత్పత్తి చేసి.. తమ దేశంపై ప్రయోగిస్తుందన్న భయంతో ముందుగానే ఆయా కేంద్రాలను నేల మట్టం చేయాలని నిర్ణయించి.. దాడులకు దిగింది. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పష్టం చేశారు. ' మా మనుగడను సవాల్ చేసే ఇరాన్ ముప్పును తిప్పికొట్టేందుకే ' ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టాం' అని నెతన్యాహు బహిరంగ ప్రకటన చేశారు. ఇప్పటికే ఆలస్యమైందని, ముప్పును పూర్తిగా తొలగించేంత వరకు ఆపరేషన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్ కూడా ప్రతిదాడులు ప్రారంభించింది. భారీ సంఖ్యలో డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఇంకెన్నాళ్లు కొనసాగుతాయో చెప్పలేని పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటికే రెండు యుద్ధాలతో సతమతమవుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తాజా పరిస్థితులు ఇంకెలాంటి ప్రభావం చూపిస్తాయోనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఆపరేషన్ రైజింగ్ లయన్.. నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై దాడి..

## రేడియేషన్ లేదన్న ఐఏఈఏ



**టెహ్రాన్ :** ఆపరేషన్ రైజింగ్ లయన్‌లో భాగంగా ఇరాన్ అణ్వాయు స్థావరాలపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఇరాన్ ఆగడాలను ఆపాలన్న ఉద్దేశంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. అయితే ఇరాన్‌లో ఉన్న పలు అణు కేంద్రాలపై దాడి చేశారు. దాంట్లో నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై కూడా ఇజ్రాయిల్ అటాక్ చేసింది. ఆ కేంద్రంపై పలుమార్లు తీవ్రంగా దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. నటాంజ్‌లో అణు శుద్ధీకరణ జరుగుతున్నది. ఇక్కడ అండర్‌గ్రౌండ్‌లో న్యూక్లియర్ సైట్ ఉన్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇరాన్‌లోని ఫోర్డోలో కూడా మరో అండర్‌గ్రౌండ్ న్యూక్లియర్ సైట్ ఉంది. నటాంజ్ కేంద్రం నుంచి భారీ స్థాయిలో నల్లటి పొగ వస్తున్న విజువల్స్ రిలీజ్ అయ్యాయి. అయితే ఏ మేరకు డ్యామేజ్ జరిగిందన్న దానిపై క్లారిటీ లేదు. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో పలువురు మృతిచెందినట్లు తెలుస్తోంది. దేశ రాజధాని టెహ్రాన్ కేంద్రంగా కూడా బాంబుల వర్షం కురిసింది. కేవలం ఇరాన్ అణ్వాయుధ ప్రోగ్రామ్ లక్ష్యంగా ఇజ్రాయిల్ మిలిటరీ దాడులకు దిగింది. ఇరాన్ వద్ద 15 అణు బాంబులకు కావాల్సినంత శుద్ధి చేసిన యురేనియం ఉన్నట్లు ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది. అయితే ప్రపంచ దేశాలను టార్గెట్ చేసే ఉద్దేశంతో ఇరాన్ త్వరితగతిన అణ్వాయుధాలను రూపొందిస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను తయారు చేస్తున్నదని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. ఇలాంటి సందర్భంలో ఇరాన్‌పై దాడి చేయడం తప్ప మరో అవకాశం లేదని ఇజ్రాయిల్ స్పష్టం చేస్తున్నది. అణ్వాయు సమీకరణపై దృష్టి పెట్టిన ఇరాన్.. సంపూర్ణ దశకు చేరువైనట్లు ఇంటెలిజెన్స్ ద్వారా తెలిసినట్లు ఇజ్రాయిల్ చెప్పింది. నజాంట్ అణు కేంద్రంపై దాడి తర్వాత అక్కడ ఎటువంటి రేడియేషన్ లీక్ జరగలేదని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. రేడియేషన్ లెవల్స్ పెరగలేదని స్పష్టం చేసింది. దాడుల సమయంలో బుషేహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను టార్గెట్ చేయలేదని కూడా అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ తెలిపింది.

## అందుకే నాకు మంటలు అంటుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయట పడ్డానన్నారు. "నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదు" అని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా డీడీ న్యూస్ మీడియాతో మాట్లాడారు.

ఆసుపత్రిలో విశ్వాస్ కుమార్‌ను పరామర్శిస్తున్న ప్రధాని మోదీ

"అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది" అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఎయిరిండియా పెను విషాదం.. డీజీసీఏ కీలక నిర్ణయం



**ఢిల్లీ:** ఎయిరిండియా బోయింగ్ 787-8 విమాన ప్రమాదంతో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించింది. ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బోయింగ్ విమానాల్ని పరిశీలించిన వెంటనే నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787%-%8 డ్రీమ్‌లైనర్ ఏఐ171 విమానం టేకాఫైన 39 సెకన్లలోనే కుప్పకూలింది. వందల మందిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తర్వాతే డీజీసీఏ తక్షణ చర్యలకు ఉపక్రమించింది.

## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ దంపతులు సానుభూతి తెలిపారు. అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు సాయం చేయడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ రిలయన్స్ నేడు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రమాదం తననెంతో కలచివేసిందని అంబానీ దంపతులు ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టం చూసి మాతో పాటు రిలయన్స్ కుటుంబం మొత్తం ఆవేదనకు గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. ప్రస్తుతం అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు రిలయన్స్ మద్దతు ఇస్తుంది. సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది. బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం" అని ముఖేశ్ దంపతులు తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది చనిపోయారు. వైద్య కళాశాల సముదాయంపై విమానం కూలడంతో మరో 24 మంది మృతి చెందారు. ఈ విషాదంపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# విద్యా ప్రమాణాల పెంపే మా లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంలగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్ధిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.



## పిల్లల పెంపకం.. చాలా కాస్ట్లీ

-మొదటిపేజీ తరువాయి

"కొంతమంది ఐ.సి.ఎస్.ఇ. పాఠశాలలు తక్కువ ఫీజులు వసూలు చేస్తున్నాయి, పిల్లల్ని అక్కడ చేర్పవచ్చు కదా?' అని అనొచ్చు. ఇక్కడ నేను రెండు విషయాలను తీసుకుని ఈ లెక్కలు వేశాను. అవి, ఒకటి : ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువును అందించాలని కోరుకుంటారు. రెండు : ఐ.సి.ఎస్.ఇ. పాఠశాలల్లో ప్రవేశం దొరకటం చాలా కష్టం' అని ఝువేరీ వివరించారు.

**సామాజిక ఒత్తిడీ కారణం!**

ఝువేరీ పెట్టిన పోస్టుపై మిశ్రమ స్పందనలు వచ్చాయి. కొంతమంది ఆయనతో ఏకీభవించారు. మరికొంత మంది విభేదించారు. ఖరీదైన పాఠశాలలు కావాలనుకున్నప్పుడే ఇంత ఖర్చు అవుతుంది అని కొందరు వాదించారు. ఒక నెట్ యూజర్ 'బ్రాండెడ్ స్కూళ్లలో అంతేగా' అని కామెంట్ చేశారు. మరొకరు.. పిల్లల చదువు విషయమై తల్లిదండ్రుల మీద ఉండే సామాజిక ఒత్తిడి గురించి మాట్లాడారు. తమ పిల్లలు ఎక్కడ వెనుకబడి పోతారోనన్న భయంతో తల్లిదండ్రులు కష్టమో, నష్టమో తలకు మించిన ఆర్థిక భారానికి సిద్ధమౌతారు, ప్రైవేటు స్కూళు చెప్పే ఫీజులు కడతారు అని చెప్పారు. ఒక నెటిజన్ ఝువేరీ పోస్టుతో పూర్తిగా విభేదించారు. 'సెలబ్రిటీల పిల్లలు చదివే స్కూళ్లలో మీ పిల్లల్ని ఎవరు చదివించమన్నారు?' అని విమర్శించారు. ఐ.సి.ఎస్.ఇ., సి.బి.ఎస్.ఇ., ఐ.జి.సి.ఎస్.ఇ. పాఠశాలల్లో సీటు తెచ్చుకోగలిగితే తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను పిల్లలకు అందివ్వవచ్చు అని కొందరు అన్నారు.

## అస్ట్రో శర్మిష్ట ..

**హైదరాబాద్ :** అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 242 మందితో లండన్‌లోని గాట్విక్ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరింది ఎయిరిండియా విమానం. మధ్యాహ్నం 1.17 నిమిషాలకు టేకాఫ్ తీసుకుని 2 నిమిషాల్లోనే మేఘానిలోని గుజ్‌సెల్ విమానాశ్రయ సమీపంలో కుప్పకూలింది. భారీ పేలుడు కారణంగా దట్టమైన పొగలు వ్యాపించాయి. గురువారం మధ్యాహ్నం సంభవించిన ఈ ఘోర విమాన దృశ్యాలు అందరి హృదయాలను కలచివేస్తున్నాయి. అయితే ఈ విమాన ప్రమాదంపై ఓ మహిళ ఆరు నెలల ముందే ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఇంటర్నెట్‌లో ఆ ట్వీట్ వైరల్ అవుతోంది.ఈ ప్రమాదాన్ని 'ఆస్ట్రో షర్మిష్టా' అనే మహిళ డిసెంబర్ 29, 2024లోనే ట్వీట్ చేసింది. '2025లో ఏవియేషన్ వృద్ధి అద్భుతంగా ఉంటుంది. కాకపోతే సేఫ్టీ, సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు ఉంటాయి. అలాగే, విమానం కూలింది అనే బ్రేకింగ్ వార్తలు మనల్ని కలిచి వేస్తాయి'. అని ఆ మహిళ 6 నెలలకు ముందే అంచనా వేసి చెప్పింది. అలాగే జూన్ 5, 2025న కూడా ఇదే ట్వీట్‌ను రీ-ట్వీట్ చేస్తూ.. 'ఓ విమాన ప్రమాదం జరుగుతుందని.. అది విమానయాన సంస్థను 2025లో నాశనం చేస్తుందని గట్టిగా అంచనా వేస్తున్నట్టు మళ్లీ చెప్పుకొచ్చింది'. ప్రస్తుతం ఆ మహిళ ట్వీట్లు వైరలవుతున్నాయి.

# వైఎస్ నుంచి విజయ్ రూపానీ వరకు...

**హైదరాబాద్ :** మనదేశంలో గతంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదాలలో చాలామంది రాజకీయ ప్రముఖులు కన్నుమూశారు. ఇందులో సినీ రంగానికి చెందిన వారి కూడా ఉన్నారు. దివంగత ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. కేంద్ర మాజీ మంత్రి మాధవరావు సింధియా కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. పార్లమెంట్ స్పీకర్ జిఎంసి బాలయోగి కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా ఈ తరహా ప్రమాదంలోనే కన్నుమూశారు. దోర్జీ ఖండు, ఓపి జిందాల్, విజయ్ రూపాని వంటి రాజకీయ ప్రముఖులు కూడా విమాన ప్రమాదాలలో దుర్మరణం చెందారు. మన దేశాన్ని చెందిన మొట్టమొదటి సిడిఎస్ బిపిన్ రావత్, అనుశాస్త్రవేత్త హోమి జే బాబా, సినీనటి సౌందర్య విమాన ప్రమాదాలలో దుర్మరణం పాలయ్యారు. ఇక ప్రఖ్యాత వైద్యుడు నాయుడమ్మ విమానంలో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో ఆయన దుర్మరణం పాలయ్యారు.. ఇక అహ్మదాబాద్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఘటన మన దేశ చరిత్రలో అత్యంత విషాదం నింపింది. అక్కడ దృశ్యాలు చూస్తుంటే వెన్నులో వణుకు పుడుతోంది. విమానాలు మాత్రమే కాదు. హెలికాప్టర్ ప్రమాదాల్లోనూ వీరు చనిపోయారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పదవిలో ఉండగానే హెలికాప్టర్ క్రాష్ అయి చనిపోయారు. అంతకు ముందు లోక్ సభ స్పీకర్ గా పని చేసిన జీఎంసీ బాలయోగి కూడా హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. విమాన ప్రమాదాల్లో అయితే అత్యంత ప్రముఖులు పనిచోయారు. భారత అణు శాస్త్రవేత్తగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన హోమీ జహంగీర్ భాభా ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో ప్రయాణిస్తూ స్విస్ ఆల్ప్స్ పర్వత శ్రేణిలో కుప్పకూలిపోవడంతో మరమించారు. ఇది 1966లో జరిగింది. విమానం జెనీవా ఎయిర్ కంట్రోల్‌తో సమాచార లోపం కారణంగా కూలిపోయింది. మొత్తం 117 మంది మరణించారు. హోమీ బాబా మరణం భారత అణు కార్యక్రమానికి ఆటంకం కల్పించింది. 1973లో జరిగిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ప్రమాదంలో కుమార మంగళం బిర్లా చనిపోయారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో స్టీల్ మంత్రిగా ఉన్నారు. 1980లో ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో చనిపోయారు. ఢిల్లీ ఫ్లైయింగ్ క్లబ్‌కు చెందిన పిట్స్ ూా-2ం గ్లైడర్‌ను నడుపుతూ మరణించారు. అతను ప్రమాదకరమైన మాన్యువర్‌లు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. 1994లో పంజాబ్ గవర్నర్ విధులతో పాటు హిమాచల్ ప్రదేశ్ యాక్టింగ్ గవర్నర్ ఉన్న సురేంద్ర నాథ్, తన కుటుంబంలోని 9 మంది సభ్యులతో సహా, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సూపర్-కింగ్ విమానంలో ప్రయాణిస్తూ హిమాచల్ ప్రదేశ్‌లోని పర్వతాల్లో కూలిపోవడంతో మరణించారు. ఇక కాంగ్రెస్ నాయకుడు , మాజీ కేంద్ర మంత్రి మాధవరావు సింధియా, కాన్పూర్‌కు వెళుతున్న చార్టర్డ్ సెస్నా విమానం యూపీలోని మొయిన్ పురీ సమీపంలో ఒక గ్రామంలో కూలిపోవడంతో మరణించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు , లోక్‌సభ స్పీకర్ జీ.ఎం.సీ. బాలయోగి, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. లోక్‌సభ స్పీకర్‌గా అతని మరణం జాతీయ రాజకీయాలలో గణనీయమైన నష్టం చేసింది. రముఖ దక్షిణ భారత నటి మరియు భారతీయ జనతా పార్టీ సభ్యురాలు సౌందర్య, ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగళూరు నుండి కరీంనగర్‌కు వెళుతున్న హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. హర్యానా పవర్ మంత్రి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త ఓ.పి. జిందాల్, హర్యానా వ్యవసాయ మంత్రి సురేంద్ర సింగ్‌తో కలిసి, ఢిల్లీ నుండి చండీగఢ్‌కు వెళుతున్న హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య కారణంగా కూలిపోవడంతో మరణించారు. ఇక ఏపీ సీఎం హోదాలో ఉన్న వై.ఎస్. రాజశేఖర రెడ్డి, చిత్తూర్ జిల్లాకు వెళుతున్న బెల్ 430 హెలికాప్టర్ నల్లమల్ల అడవుల్లో కూలిపోవడంతో మరణించారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి డోర్జీ ఖండూ, పవన్ హన్స్ హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుండగా, గ్రౌండ్ కంట్రోల్‌తో సంబంధం కోల్పోయిన తర్వాత కూలిపోయింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలు కనిపెట్టారు. భారతదేశం యొక్క మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (అఆూ) జనరల్ బిపిన్ రావత్, తన భార్య మధులికా రావత్‌తో సహా 12 మందితో కలిసి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మి-17ఎ5 హెలికాప్టర్ లో వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. అహ్మదాబాద్ లో జరిన విమాన ప్రమాదంలో విజయ్ రూపానీ చనిపోయారు. గుజరాత్ కు 2016-2021 వరకు విజయ్ రూపానీ సీఎంగ వ్యవహరించారు. అలాగే 2004లో అరుణాచల్ ప్రదేశ్ మంత్రి డెరా నటుంగ్, మేఘాలయ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రి సి. సంగ్మా, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.





## నా పోరాటం ఇక్కడితో ఆగదు..
## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర పోస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కీలకమైన నేతల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా ఉన్నారు. వీరిలో ఇప్పటికే ఒకరు మంత్రి వర్గంలో ఉండగా మరొకరు ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఈయన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఉన్న పలుకుబడి, ప్రజాదరణతో ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విజయవంతం చేసిన ఆయన మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయనకు చోటు దక్కకపోవడంతో రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో పార్టీ పెద్దలు ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు.అయితే, సామాజిక సమీకరణల నేపథ్యంలో కేబినెట్‌లో చోటును కోల్పోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవాళ ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన వారికి ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం చేకూరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తనకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదని.. ప్రజల పట్ల తన నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల తన కలలే తనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. అదే కారణంగా తాను తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చానని రాసుకొచ్చారు. తాను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో తాను ఎప్పటికీ ముందుంటానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదని? కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుందని.. తాను కూడా అదే మార్గాన్ని ఎంచుకున్నాని రాజగోపాల్ రెడ్డి తాను చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి

-మొదటిపేజీ తరువాయి



లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ' మొదట్లో చాలా మంది తెలంగాణ ఏర్పాటు అసాధ్యమన్నారు. కానీ.. ఆనతి కాలంలోనే తెలంగాణ అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగింది. రాష్ట్ర జీడీపీ ?16.12 లక్షల కోట్లకు చేరింది. 10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9%)ను దాటేసింది. తలసరి ఆదాయం ?3.79 లక్షలు. ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించగలిగాం. గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్ లో రూ. 40వేల కోట్ల పెట్టుబడులను సాధించాం. 2 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం. దేశంలో ఇది 55 శాతంగా ఉంది. ఇవి అంకెలు కాదు... తెలంగాణ పురోగతికి నిదర్శనాలు' అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు... అది ఒక మార్పు. అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్ ? రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని చెప్పారు. 'మిగిలిన రాష్ట్రాలు ట్రెండ్‌ను అనుసరిస్తే... తెలంగాణ దాన్ని సృష్టిస్తుంది. అందుకే కేవలం ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే రావొద్దు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రండి' అని పిలుపునిచ్చారు. 'బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గరేయా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామం. ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహకాలను మీ దేశంలోని పారిశ్రామికవేత్తలకు వివరించండి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించండి' అని కోరారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లొమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మత్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లొమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తం సీఆర్పీఎఫ్

-మొదటిపేజీ తరువాయి

సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దేశ అంతర్గత భద్రత విషయంలో సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలను వెలకట్టలేనివని అభివర్ణించారు. రాంచిలోని బిర్సాముండా విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి నుండి బిఎస్ఎఫ్, హెలికాప్టర్ ఎం ఐ 17, లో జంషేడ్ పూర్ వెళ్లారు. విప్లవ వీరుడు బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి సీఆర్పీఎఫ్ కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ నూతనంగా నిర్మించిన పలు సీఆర్పీఎఫ్ భవనాలను ప్రారంభించారు. అందులో 480 టైప్-2 మరియు 24 టైప్-3 కుటుంబ నివాస గృహాలు, 20 పడకల ఆసుపత్రి, స్టోర్ బిల్డింగ్, ట్రేడ్స్‌మెన్ షాప్, 180 మందికి గల మెన్ బ్యారక్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ విద్యుత్ బరణ్ మహతో అదనపు డీజీ అమిత్ కుమార్, ఐపీఎస్ అధికారులు శాలినీ, సాకేత్ కుమార్ తోపాటు పలువురు పోలీసు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనవారికి సంతాపం తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు. సిఆర్.పీ.ఎఫ్. జవాన్లు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ భద్రత కోసం, ప్రత్యేకించి తీవ్రమైన దుర్భర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ మాతృభూమికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వారి సేవలను ద్రుష్టిలో ఉంచుకుని జవాన్లకు, అధికారులకు వారి కుటుంబాలతో నివసించేందుకు వీలుగా గృహ నిర్మాణాల్ని నిర్మిస్తున్నాం. ఈ గ్రుహ నిర్మాణాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగానే జంషేడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ కేంద్రంలో 165 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన 480 టైప్-2, 24 టైప్-3 కుటుంబ ఆవాసాలతోపాటు భండార్ భవనం, ట్రేడ్స్‌మెన్ షాప్, 20 బెడ్ల ఆసుపత్రి, అధికారుల మెస్, 180 మందికి సరిపడా మెయిన్ బ్యారక్ లను నిర్మించడంతోపాటు నా చేతుల ద్వారా వాటిని ప్రారంభించడాన్ని గర్వంగా భావిస్తున్నాను. విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులు తమ కుటుంబాలను సురక్షిత వాతావరణంలో ఉంచి, పిల్లలకు మంచి విద్య అందించడంలో వీలు కల్పించి, ఎటువంటి ఆందోళన లేకుండా దేశ సేవలో మునిగిపోవడానికి ఈ రెసిడెన్షియల్ క్వార్టర్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి



చేసినట్లుగా తెలుస్తోంది. ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో ఓ సారి ఈడీ ఎదుట కూడా హాజరయ్యారు. ఓ సారి ఏసీబీ విచారణకు వెళ్లినా లాయర్‌ను అనుమతించలేదని మళ్లీ వెనక్కి వెళ్లిపోయారు. అప్పట్లోనే మరోసారి పిలుస్తారని ప్రచారం జరిగింది కానీ ఎలాంటి నోటీసులు రాలేదు. చాలా కాలం తర్వాత గత నెలలో నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులపై అప్పట్లో కేటీఆర్ కేటీఆర్ సోషల్ మీడియాలో స్పందించారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కేసు పూర్తిగా రాజకీయ వేధింపు అయినప్పటికీ, నేను ఖచ్చితంగా ఏజెన్సీలతో సహకరిస్తాననని ప్రకటించారు. చాలా ముందుగానే పార్టీ కార్యక్రమాల కోసం జఐ డ జూంకి వెళ్లాలని ప్లాన్ చేసుకున్నానని తెలిపారు. తాను తిరిగి వచ్చిన తర్వాత వారి ముందు హాజరవుతాను. ంఅః అధికారులకు అదే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశాననని ప్రకటించారు. ఆ ప్రకారం ఇప్పుడు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఏసీబీ కేసును క్వాష్ చేయాలని కేటీఆర్ సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు. కానీ అనుకున్న ఫలితంరాలేదు. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను వెంటనే విచారించాల్సిన అవసరం లేదని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. దీంతో అప్పట్లో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. 'అసలు ఫార్ములా ఈ రేస్ ఎందుకు తీసుకురావాలనుకున్నారు.?, ఎవరి నిర్ణయం వల్ల నగదు బదిలీ చేశారు.?, ఊఓఆం నిధులు ఎలా బదిలీ చేశారు.?, అగ్రిమెంట్లు, ఆర్బీఐ అనుమతి లేకుండా ఎలా చెల్లింపులు చేశారు.?, ఊఓఆం నుంచి ఈ కార్ రేసింగ్‌కు రూ.55 కోట్లు ట్రాన్స్‌ఫర్ ఎలా జరిగింది.?, ఐటీకి ఊఓఆం రూ.8.6 కోట్లు ఎందుకు పే చేయాల్సి వచ్చింది.?, 10 సీజన్స్ నిర్వహించాలని వారు షరతులు విధించారా.?, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిల పాత్ర ఏంటి.?' వంటి వాటిపై గత విచారణలో అడిగినట్లుగా చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఫార్ములా ఈ నిర్వహించే కంపెనీకి హెచ్ఎండీఏ ఖాతా నుంచి యాభై కోట్ల ను చెల్లించారు. అయితే అలాంటి చెల్లింపుల కోసం కనీసం కేబినెట్ అనుమతి కూడా తీసుకోలేదు. కేవలం కేటీఆర్ నోటి మాట ద్వారానే చెల్లించేశారు. తర్వాత ఎన్నికల్లో.. బీఆర్ఎస్ పరాజయం పాలైంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో యాభై కోట్ల గోల్ మాల్ పై చర్యలు ప్రారంభించారు. అయితే తన ఆదేశంతోనే చెల్లించామని కేటీఆర్ అంగీకరిస్తున్నారు. ఫార్ములా ఈ రేసు కోసం.. హైదరాబాద్ కోసమే చెల్లించామని అంటున్నారు. ఇందులో అవినీతికి అవకాశమే లేదని చెబుతున్నారు.

# సంపాదకీయం

## అంతులేని విషాదం వెనుక

అహ్మదాబాద్ నుంచి లండన్ గాత్విక్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం కుప్పకూలింది.ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, విమానం టేకాఫ్ సమయంలో వింగ్ ఫ్లాప్‌లు సమస్యగా ఉండొచ్చని విమానయాన నిపుణులు చెప్పారు. విమానం దిగుతున్నట్లు, అది నేలను తాకినప్పుడు పెద్ద పేలుడు సంభవించినట్లు చూపిస్తుంది.విమానయాన నిపుణుడు జెఫ్రీ థామస్ మాట్లాడుతూ "నేను వీడియోను చూసినప్పుడు, చక్రాలు ఇంకా బయట ఉన్నాయి, కానీ ఫ్లాప్‌లు లోపలికి వెళ్లాయి" అని అన్నారు."ఇది వింతగా ఉంది. ఎందుకంటే విమానం పైకి లేవడానికి సాయం కోసం ఫ్లాప్‌లను సాధారణంగా టేకాఫ్ తర్వాత కొంత సమయం పాటు బయట ఉంచుతారు" అని జెఫ్రీ అన్నారు.చక్రాలు సాధారణంగా 10?15 సెకన్ల తర్వాత లోపలికి వెళ్తాయి. తర్వాత 10?15 నిమిషాలలో ఫ్లాప్‌లను నెమ్మదిగా లోపలికి లాగుతారు" అని ఆయన అన్నారు.మరో నిపుణుడు టెర్రీ టోజర్ మాట్లాడుతూ "వీడియోను చూసి చెప్పడం కష్టం, కానీ ఫ్లాప్‌లు విచ్చుకుని ఉన్నట్లు కనిపించడం లేదు. విమానం సరిగ్గా టేకాఫ్ కాలేకపోవడానికి అదే కారణం కావచ్చు" అని అన్నారు."ఫ్లాప్‌లను సరిగ్గా సెట్ చేయకపోతే, అది మానవ తప్పిదం కావచ్చు. కానీ, వీడియో దానిని నిరూపించేంత స్పష్టంగా లేదు" అని మాజీ పైలట్, బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్ అయిన మార్కో అన్నారు.లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం రెండు ఇంజిన్లు పనిచేయకపోవడంతో మేడే కాల్ చేశారు. వెంటనే అది నియంత్రణ కోల్పోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డాడు. మెడికల్ కాలేజీలో లంచ్ టైం కావడంతో చాలా మంది మెడికోలు తినడానికి వచ్చారు. అదే సమయంలో విమానం కూలడంతో మంటలు చెలరేగి దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ఈ ప్రమాదంలో మెడికల్ కాలేజీ హాస్టల్లోని 24 మంది మెడికోలు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది మరియు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్ పక్కన ఉన్న బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలిపోయింది. భోజన సమయంలో ఈ సంఘటన జరిగింది, ఆ సమయంలో హాస్టల్‌లోని మెస్ ఏరియా వైద్య విద్యార్థులతో నిండి ఉంది. శిథిలాల ఫోటోలు మరియు వీడియోలు మరియు హాస్టల్‌పై ప్రమాదం యొక్క ప్రభావం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, ఇది దేశవ్యాప్తంగా షాక్ మరియు దుఃఖాన్ని రేకెత్తిస్తోంది.మరోవైపు విమానయాన శాఖ తన దర్యాప్తును వేగంగా ప్రారంభించింది. విమాన ప్రమాదంపై దర్యాప్తుకు రంగంలోకి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దిగింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రొటోకాల్స్ ప్రకారం ప్రమాద ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. మరోవైపు వివిధ విభాగాల్లోని నిపుణులతో హై-లెవెల్ కమిటీ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ అధ్యయనం చేయనుంది.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో సహాయం చేయడానికి యూకే నుంచి అధికారులు భారత్ వస్తున్నారు.ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది.విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు."మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం. ఈ విషాద సమయంలో ఈ ఘటనతో ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి మేం బాధపడుతున్నాం" అని ఏఏఐబీ తెలిపిందిఅమెరికా దర్యాప్తు అధికారులు కూడా భారత్ రానున్నారు.యూఎస్ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు, క్రాష్ దర్యాప్తుకు సహాయం చేయనున్నట్లు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) ఎక్స్‌లో తెలిపింది.ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏవో) అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా భారత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొంది.కూలిపోయిన విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్. ఇది అమెరికాలో తయారైంది. మరో వైపు ఈ ప్రమాదం 37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను తిరిగి తెచ్చింది. ఆ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో కూలిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత దారుణమైన విమాన ప్రమాదంగా భావిస్తారు.అది 1988 సంవత్సరం. నవంబర్ 19న, బోయింగ్ 737-200 విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో, వాతావరణం సరిగా లేకపోవడటం వల్ల, విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిని ఎదుర్కొంది. ఈ సమయంలో, ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా, విమానం విమానాశ్రయానికి సమీపంలోని నోబుల్ నగర్ సమీపంలోని వరి పొలంలో పడిపోయింది. ఇక్కడ విమానం నేలను ఢీకొట్టి కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో ఉన్న 135 మందిలో 133 మంది మరణించారు. 2 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో చాలా మంది మరణించారు. ఈ ప్రమాదం 1988లో జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేసింది. ఆ సంవత్సరం విమానం కూలిపోయినప్పుడు, విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 133 మంది మరణించగా, అద్భుతంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు

# ప్రతి కదలికకు కీళ్లే కీలకం



మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన "ఆర్ట్రో" నుండి ఉద్భవించింది, అంటే "ఉమ్మడి", మరియు "ఐటిస్", అంటే "మంట". మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్ర పూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40-45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదల వుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశ ముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20-30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50-60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే మున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు. కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచి పోయి కదపాలంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని "ఆస్టియో ఆర్థ్రైటిస్" అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏద్కెనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని "ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్' అంటారు. సొరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని "సొరియాటిక్ ఆర్థ్రైటిస్" అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని "రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని "వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలు న్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియ కుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ- దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే 'రోగ నిరోధక వ్యవస్థ'. మనం వ్యాధుల బారినపడకుండా.. ఎటువంటి సూక్ష్మక్రిము లూ మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారా కాస్తుందీ వ్యవస్థ. రేయిం బవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల 'ఆటో ఇమ్యూన్' సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువైన 'సైనోవియం' పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పులైతే శరీరంలోని ఏదో ఒకవైపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో- ఒకేసారి రెండు వైపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30-60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా- ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించు కోకపోతే - గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమా దం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు. వ్యాధిని సత్వరమే గుర్తించి చికిత్స ఆరంభిస్తే ఈ కీళ్ల మార్పిడి అవసరం అంతగా రాదు. చిన్న కీళ్లకు ఈ మార్పిడి అవకాశమూ ఉండదు. అందుకే మందులతో చికిత్సకే ప్రాధాన్యం ఇస్తారు. కీళ్లవాతం బాధితుల్లో చాలామంది పూర్తి విశ్రాంతిగా పడుకుంటూ వ్యాయామం మానేస్తుంటారు. ఇది సరికాదు. వ్యాయామం చేయకపోతే కీళ్లు గట్టిగా బిగుసుకు పోతాయి. కొన్నిసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం ఉండక పోవచ్చు. మందులతో నొప్పి తగ్గాక వ్యాయామం మొదలెట్టాలి. నొప్పి తగ్గుతున్న కొద్దీ వ్యాయామం చేసే సమయాన్ని కూడా పెంచుకోవాలి. ఏరోబిక్, యోగా, నడక వంటి వ్యాయామాలు ఏవైనా చేయొచ్చు. పొగ తాగకూడదు. బరువు పెరగ కుండా, శరీరానికి తగ్గట్లుగా ఉండాలి. ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది. దీనివల్ల శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. ఫలితంగా గుండెకు చేటు తెస్తుంది. అలాగే మెటబాలిజం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. మన జనాభాలో సుమారు ఒక శాతం మంది దీంతో బాధపడు తున్నారు. కీళ్ల 20 శాతం అరుగుదల ఉంటే, దాన్ని పెరగకుండా చూసుకోవాలి. మృదులాస్థి పెరగడానికి మందులు ఇస్తారు. అవి వాడాలి. సైక్లింగ్, ఈత వంటివి చేయాలి. దీని వల్ల కీళ్లపై ప్రభావం చూపదు. నిర్ణీత మోతాదులో డాక్టర్ల సూచన మేరకు నడవవచ్చు. ఏదైనా సమతుల్య మైన శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ దీర్ఘకాలిక సమస్య. కాబట్టి చికిత్స కూడా దీర్ఘకాలం, జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది.

# అక్షరయానంలో ఒక ఉద్యమ ప్రతీక



తెలుగు సాహిత్యంలో సామాజిక స్పృహకు, ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా నిలిచిన రచయితలలో నాగభైరవ కోటేశ్వరరావు (ఆగష్టు 15, 1931 - జూన్ 14, 2008) ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించారు. కవిగా, నాటక కారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకునిగా, అనువాదకునిగా, సంపాదకుడిగా ఆయన చేసిన విస్తృతమైన కృషి తెలుగు సాహిత్యాన్ని మానవీయత, విమర్శనాత్మకత, చైతన్యంతో నింపి ఉంచింది. రెండు తరాల రచయితలకు ఆయన మార్గదర్శిగా నిలిచారు. 1931 ఆగస్టు 15న ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నాగభైరవ, చిన్ననాటి నుంచే సాహిత్య పఠనంపై మక్కువతో పెరిగారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో, అనంతరం ఆంధ్రా విశ్వవిద్యాలయంలో విద్యార్హతలు పొందారు. ఆచార్య గంటి జోగి సోమయాజి, ఖండవల్లి లక్ష్మీరంజనం వంటి మహోన్నతుల వద్ద విద్యనభ్యసించి, భిన్న సాహిత్య భావాల మధ్య బలమైన స్థితిగతిని ఏర్పరచు కున్నారు. 1953లో తెలుగు అధ్యాపకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, విమర్శాత్మక దృష్టిని పెంపొందించారు.సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఆయన సాగించిన సాహిత్య సేవ విస్తృతమైనది. కవిత్వం ద్వారా వ్యక్తిగత భావాలకంటే సమాజం పట్ల బాధ్యతను, చుట్టుపక్కల జరుగుతున్న అన్యాయాల పట్ల స్పందనను ప్రతిబింబించారు. "నాగభైరవ ఖండికలు", "నాగభైరవ గేయాలు" వంటి కవితా సంపుటులు ఆయన లోతైన భావనా వైశాల్యానికి నిదర్శనం. కవిత్వంలో మానవీయత, చారిత్రక అవగాహన, సామాజిక ప్రశ్నలు ఆయనకు కేంద్ర బిందువులు. విమర్శకుడిగా నాగభైరవ కోటేశ్వరరావు, సాహిత్యాన్ని సామాజిక నిర్మాణ ప్రక్రియగా చూశారు. ఆయన విమర్శ రచనలు భావనా లోతుతో పాటు శాస్త్రీయ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. "విమర్శలో నాగభైరవ", "విమర్శ వ్యాసాలు" వంటి గ్రంథాలలో ఆయన శైలీ, దృష్టికోణాలు ప్రతిఫలిస్తాయి. కేవలం సాహిత్య నిర్వచనం కాకుండా, సమకాలీన సమస్యలతో రచనల అనుబంధాన్ని విశ్లేషించడం ఆయన ప్రత్యేకత. అంతేకాకుండా, తెలుగు సాహిత్య పరిశోధనలో కూడా ఆయన చేసిన కృషి ఎంతో విలువైనది. ప్రాచీన సాహిత్యపు మూలాలను వెలికితీసి, ఆధునిక కవుల రచనల ఆధారిత విశ్లేషణలు చేసి, పాఠకులకు చరిత్ర, ప్రక్రియల మధ్య సంబంధాన్ని వివరించారు. "తెలుగు సాహిత్య వికాసం", "ప్రాచీన తెలుగు సాహిత్యం - ఒక పరిశీలన" వంటి గ్రంథాలు పరిశోధనా శాస్త్రంలో ఆయన స్థాయిని వెల్లడిస్తాయి. అనువాదం అనే క్షేత్రంలో కూడా నాగభైరవ విశేష కృషి చేశారు. ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలోని విలువైన రచనలను తెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన అనువాదాలు అచ్చమైన తెలుగులో, మూల భావనలతో సింధించబడి ఉంటాయి. నాటక రచయితగా ఆయన 'గొడుగు', 'నిశ్శబ్ద ఉద్యమం' వంటి నాటకాలు వ్రాశారు. ఇవి వ్యవస్థాపిత వ్యవసాయ విధానాలపై విమర్శను, దళితుల స్థితిగతులను సామర్థ్యంగా ప్రతినిధీకరించాయి. అలాగే, కథా రచయితగా 'మూసిన కళ్ల వెలుగు' వంటి రచనల ద్వారా పేదల జీవితాల్లోని కఠినతలు, శ్రమజీవుల ఆవేదనల్ని అక్షరాల రూపంలో ఆవిష్కరించారు. నాగభైరవ రచనా శైలిలో స్పష్టత, సామాజిక బాధ్యత, ఉద్యమ ధ్వని మిళితమై ఉంటాయి. ఆయన భాష ప్రజల భాష. పదబలంతో కాక, భావబలంతో ఆకట్టుకునే శైలి. ఆయన రచనల్లో శోభనా ప్రకృతి వర్ణనలు కాక, శ్రమజీవుల చెమట వాసన ఉంటుంది. జీవితాన్ని మానవత్వపు గళంగా చూడాలన్న తపన ఆయన ప్రతి వాక్యంలో ప్రతిబింబిస్తుంది. అందుకే ఆయనను కేవలం సాహితీవేత్తగా కాక, ఉద్యమకారుడిగా గుర్తించాలి. దళిత హక్కుల ఉద్యమం, విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష భావజాలం - ఇవన్నీ ఆయన సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. రచనను మార్పు సాధనంగా వినియోగించిన కవి, పరిశోధకుడు, విమర్శకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రత్యేక సత్కారం, అభ్యుదయ రచయితల సంఘం ప్రజాసాహిత్య పురస్కారం వంటి గౌరవాలు ఆయనకు లభించాయి. అయితే నిజమైన గుర్తింపు, పాఠకుల అభిమానం, ఉద్యమ వేదికల గౌరవం ఆయనకు లభించిన గొప్ప పురస్కారాలు. 1988లో నాగభైరవ కోటేశ్వరరావు అకాలంగా మృతిచెందారు. కానీ ఆయన రచనలు నేటికీ అందరి గుండెల్లో మారు మ్రోగుతు న్నాయి. యువతలో సామాజిక స్పృహను రేకెత్తించేందుకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తోంది. నాగభైరవ కోటేశ్వరరావు సాహిత్య వారసత్వం - ఒక ఉద్యమ శిలా, ప్రజావాణి, అక్షర సత్యం. ఇందువల్లనే ఆయన్ని "ఉద్యమ ధర్మానికి అక్షర రూపం ఇచ్చిన రచయిత"గా అభివర్ణించవచ్చు.

# కొత్త కార్మిక మైనింగ్ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఓబిసి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్





**బెల్లంపల్లికి అధిక నిధులు కేటాయించాలని వినతి**

**బెల్లంపల్లి,జూన్13 (సూర్యరేఖ)** టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రివర్యులు డాక్టర్ వివేక్, వెంకటస్వామిని హైదరాబాదులో వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫోరం స్టేట్ ప్రెసిడెంట్ రాములనాయక్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమ్మికుంట విజయ్,ఓబీసీ డిస్టిక్ కో–చైర్మన్ బండి లక్ష్మణ్,ఐఎన్టియుసి బెల్లంపల్లి ఏరియా సెక్రటరీ సోకల శ్రీనివాస్,మాజీ ఎస్సీ సెల్ డిస్టిక్ సెక్రటరీ మొండి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ సంఘం నేతకు ఘన సన్మానం



**రాజేంద్రనగర్,జూన్13(సూర్యరేఖ)** పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు ఉన్న శ్రీనివాస్ యాదవ్ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గా ఎదగడం సంతోషకరమని ఆయనతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు,బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బి. వేణుగోపాల్,లు అన్నారు.రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన ఎం. శ్రీనివాస్ యాదవ్ ను గురువారం రాత్రి భవానీకాలనీ కమ్యూనిటీ హాల్ లో తనతో పాటు చదువుకున్న మిత్రులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్ యాదవ్ మూడు పర్యాయాలు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘానికి అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఎంతో గొప్ప విషయం అన్నారు.ఆయన భవాని కాలనీ సంక్షేమ సంఘానికి అధ్యక్షుడుగా కూడా కొనసాగుతుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. శ్రీనివాస్ యాదవ్ పట్టుదల కలిగిన వ్యక్తి అని కొనియాడారు.అనుకున్నది సాధించడానికి చక్కటి ప్రణాళికలు వేసి ముందుకు సాగే నైపుణ్యం ఉన్న నాయకుడు అని గుర్తు చేసుకున్నారు.శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో రాజకీయ నాయకుడిగా ఎదగాలని భగవంతుని ప్రార్థించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ ను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. సన్మాన కార్యక్రమంలో 1984,85లో శ్రీనివాస్ యాదవ్ తో కలిసి 10వ తరగతి చదువుకున్న మిత్రులు పి.జనార్దన్ రెడ్డి ఎం.రాంబాబు యాదవ్, సామ సుమన్ రెడ్డి,రవీందర్ షిండే,బి.శంకుస్వామి, ఎన్.బాబు రాజ్,అప్పారెడ్డిగూడెం భీమయ్య, మంజూర్ అహ్మద్ సత్యనారాయణ,నరసింహారెడ్డి, కె.విజయ్ కుమార్ బి.ఆంజనేయులు సుధాకర్ గౌడ్, బి.శివకుమార్,లతో పాటు భవానికాలనీ సంక్షేమ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి భాషా, రాజేంద్రనగర్ కు చెందిన యాదగిరిలు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీకి శాశ్వత కార్యదర్శిగా బి.షఫీయుల్లా నియామకం..

**షఫీయుల్లాకు కృతజ్ఞతలు తెలిపిన అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్..**
**సూర్యరేఖా పత్రికకు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్..**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్13(సూర్యరేఖ)**తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీకి శాశ్వత కార్యదర్శిగా బి.షఫీయుల్లా ఐఎఫ్ఎస్ ను ప్రభుత్వం నియమించి నందుకు అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ నియమకం సంస్థ పరిపాలనలో స్థిరత్వాన్ని తీసుకురావడమే కాక,మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి మార్గం వేస్తుందనీ శాశ్వత కార్యదర్శి అవసరంపై మా వినతిని పరిశీలించి 24 గంటల్లోనే సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ప్రజలకు వలందిస్తున్నట్టు స్పష్టమవుతుందని తెలిపారు.షఫీయుల్లా గతంలో మైనారిటీ విద్యా రంగంలో విశేష సేవలు అందించారని గుర్తుచేస్తూ,వారి అనుభవం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్న నమ్మకాన్ని రాజమ్మద్ వ్యక్తం చేశారు.అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల తరపున అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్,కార్యదర్శి రేష్మా, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీ,అక్రమ్ జాయింట్ సెక్రటరీ ముఖ్యమంత్రి ప్రజావాణి ఇంచార్జ్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల్ల చిన్నారెడ్డికి,సూర్యరేఖా పత్రికకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలోని ప్రతి ఒక్కరికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి,జూన్ 13(సూర్యరేఖ)** జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం నాయక్,జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి.చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,లతో కలిసి సి.సి.లు ఎ.పి.ఎం.లు ఆపరేటర్లతో న్యూఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన న్యూఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు.జిల్లాలో 15 సం?లపై బడిన 1 లక్షా 20 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 30 వేల 600 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసి 100 శాతం అక్షరాస్యత మండలంగా మార్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ యాప్ ద్వారా ఈ నెల 20వ తేదీలోగా నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేయాలని,అక్షరాస్యులుగా మారిన వారికి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వయోజనులు చదువుకున్నట్లయితే పిల్లలకు విద్య అభ్యసించేందుకు ఆసక్తి పెరుగుతుందని,రైసింగ్ తెలంగాణ 2047లో భాగంగా న్యూఇండియా లిటరసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లక్ష్యాలను 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.విద్య బోధనలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు ఉల్లాస్ యాప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని,ఆ దిశగా సెర్ఫ్,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి అక్షరాస్యుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.

## 15న శ్రీశివపంచాయతన,శ్రీబాలాంజనేయస్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్13(సూర్యరేఖ)** కార్వాన్ సాహు బాన్జావాడి ప్రాంతంలోని శ్రీ శివపంచాయతన,శ్రీబాలాంజనేయస్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ తేది 15న ఆదివారం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటి తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటి కార్యక్రమా వివరాలను వెల్లడించారు.శ్రీ గురు మదనానంద సరస్వతీ పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి దివ్యాశీస్సులతో స్వస్తిశ్రీశ్రీ విశ్వావసు నామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ చవితి 15న ఆదివారం ఉదయం 6 గం.ల నుండి శ్రీ శివపంచాయతన శ్రీబాలాంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి విశేష అభిషేకం, ఆంజనేయస్వామి వారికి చందన పూజలు,హారతులు,మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ తీర్థ ప్రసాదం తదుపరి అన్న ప్రసాద వితరణ జరుపబడుతుందని తేలిపారు.కావున పరిసరప్రాంత,స్థానిక భక్తులు సకుటుంబ సమేతముగా సకాలమునకు విచ్చేసి స్వామి వారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదములను స్వీకరించి భగవంతుని కృపాకటాక్షములు పొందగలరని మనవి చేశారు.

## పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ ను కలిసిన

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు..**




**ఉప్పల్,జూలై 13 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ లో పెండింగ్ పనులను వెంటనే పనులు ప్రారంభించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని శుక్రవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్లోని ఇంద్రనగర్ మెట్ల గల్లీ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని,సిసి రోడ్డు పనులు ఈద్గా నుంచి మార్కండేయ స్వామి గుడి వరకు,నెహ్రూనగర్ లో స్టామ్ వాటర్ డ్రైన్ పనులను మంజూరు చేయాలని కోరినట్లు కార్పోరేటర్ తెలిపారు.జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ఇంద్రనగర్ మెట్లగల్లి ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని,నెహ్రూనగర్ లో స్ట్రాంగ్ వాటర్ డైన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు కేటాయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు.

## ఈనెల 15న సద్గురు శ్రీశ్రీశ్రీ హ్రియానంద విద్యాబారతి స్వామి ఆరాధనోత్సవం..



**కామారెడ్డి,జూన్13 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రలో చండీ మంత్రాలయంలో ఉ.09.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు పుణ్యాహవాచనం,సద్గురు పాదుకాభిషేకం, పుష్పార్చన,శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం,సత్సంగం నివేదన,హారతి,మంత్రపుష్ప సమర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మ.01.00 గంటలకు మహా ప్రసాదం ఉంటుందని,ఉదయం.07.00 గం.ల నుండి సాయంత్రం 07.00 గం.ల వరకు మాత్రమే పవిత్ర గురు ఏక నామ/మంత్ర పారాయణము ఉంటుందని ఆలయ పరివార సభ్యులు తెలిపారు

# మల్లాపూర్ నెహ్రూనగర్ లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్







**ఉప్పల్,జూన్13(సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ నెహ్రూనగర్ బ్లాక్ -3లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొప్పర సాయి కిరణ్ గౌడ్ మున్సిపల్ అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు.నెహ్రూనగర్ బ్లాక్ -3లో డ్రైనేజీ పొంగి పోర్లడంతో ఇబ్బంది పడుతున్న బస్తీ వాసులు సమస్యను తెలుసుకునేందుకు పర్యటించి స్థానికులతో సమస్యను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ శాశ్వత పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించేలా నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఆ ప్రాంతంలో నూతన డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.వేణుగోపాల్,సీనియర్ నాయకులు బెల్లం గట్టయ్య,పర్వతాలు,మల్లు భాయ్,సతీష్,డివిజన్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, మల్లాపూర్ యూత్ అధ్యక్షులు మెరుపులు జయంత్,శ్రావణి,లక్ష్మయ్య,ఐలయ్య,ఈరమ్మ,బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,దుస్తులు పంపిణీ





**పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ విద్య వ్యవస్థని పూర్తిగా భ్రష్టు పట్టించారు..**
**ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూన్ 13 (సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీరామ కాలనీ కచ్చిర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులను రజిత పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఉప్పల్ లోని కుమ్మరి బస్తీ కచ్చిర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,నోట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యపైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు దుస్తులను పాఠశాలకు చేరాయన్నారు.విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు.ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం,విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు.ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు రూ.2కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రావు,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,సత్తి రెడ్డి,సోమ బాలమణి ఉపోజి మధుచారి,ముదిగొండ రవి, అఫ్జల్,నవీన్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి వహీద్ హరియాదవ్, వంశిగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్





**రూ.10లక్షల వ్యయంతో రాఘవేంద్రనగర్ నుండి ఇందిరానగర్ వరకు కొనసాగుతున్న డ్రైనేజీ పనులు..**

**ఉప్పల్,జూన్13 (సూర్యరేఖ)** నాచారం రాఘవేంద్రనగర్ నుండి ఇంద్రానగర్ వరకు రూ10లక్షల వ్యయంతో నిర్మితమవుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్ అధికారులతో కలిసి శుక్రవారం పర్యవేక్షించారు. రాఘవేంద్రనగర్ నుండి ఇందిరానగర్ వైపుకు వెళ్లే దారిలో ఆర్ఎస్ తిరుమల టవర్స్ నుండి శాంతి గార్డెన్స్ వరకు వివిధ కారణాలవల్ల భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టలేదు. పది లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరిగింది.జరుగుతున్న పనులను కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.తొందరలోనే సిమెంటు రోడ్డు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈ. వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ నాయకులు కట్ట బుచ్చన్నగౌడ్, రఫీక్,రహీం వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సరంపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట..




**కామారెడ్డి,జూన్13(సూర్యరేఖ)** బడి బాట కార్య క్రమంలో భాగంగా సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమంను పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షర అభ్యాసం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల రవికుమార్,కొత్తూరి పెద్ద సాయిలు,నిట్టు గంగాధర్ రావ్,బక్కన్నగారి రాజు, మామిండ్ల అశోక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొన్నాల సంధ్య,ఉపాధ్యాయులు సుధారాణి,రాజయ్య,శిరీష,యమున,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని సన్మానించిన కైలాస్ శ్రీనివాస్ రావు



**కామారెడ్డి.జూన్ 13(సూర్యరేఖ)** హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మిత్రులు నారాయణపేట్ డీసీసీ అధ్యక్షులు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెన్సిల్వార్ శ్రీకాంత్,కైలాస్ కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ రోడ్డు పనులు ప్రారంభించేదేప్పుడు.?



**నిజాంపేట,జూన్13(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఈ అకాల వర్షాలకు గుంతలు గుంతలుగా మారడంతో ప్రయాణికులు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలో రోడ్డు మరమ్మత్తులకై రెండు కోట్ల రూపాయలు మంజూరు కాగా రోడ్డు పనులు ప్రారంభించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నస్కల్, చల్మెడ, రాంపూర్, నందగోకుల్,గ్రామాలకు రోడ్డు మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే రోడ్డు పనులు ఆగిపోయాయని పలువురు ఆరోపిస్తున్నారు.గతంలో రోడ్డు బాగున్నప్పుడు మెదక్ జిల్లా,కామారెడ్డి జిల్లా,డిపో బస్సులను నడిపే వారని ఈ రోడ్లు బాగోలేక పోవడం బస్సులు కూడా బంద్ అవ్వడంతో కాలేజీ స్కూల్ విద్యార్థులకుపై చదువుల నిమిత్తం రామయంపేట, కామారెడ్డి,మెదక్, సిద్దిపేట,కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులు లేక బైక్ లేదా సైకిలపై కాలినడకన వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి రోడ్డు పనులు ప్రారంభించినట్లయితే అందరికీ సౌకర్యార్థకంగా ఉంటుందని ఆయా గ్రామ ప్రజలు అంటున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**శివంపేట,జూన్ 13 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని పోతులబొగూడ గ్రామానికి చెందిన పందుల శోభ మరణించడం జరిగింది.ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు.రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్,శరభయ్య పటేల్,బిక్షపతి, కుమ్మరి నర్సింలు,మంద నర్సింలు,డప్పు నర్సింలు, గ్రామ ప్రజలు,గ్రామ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం



పాల్గొన్న కాలేరు యమున బాయ్ ట్రస్ట్ చైర్మన్ కాలేరు జై.నవీన్



**ఉప్పల్,జూన్13 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని హబ్సిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో కాలేరు యమున బాయ్ ట్రస్ట్ చైర్మన్ కాలేరు జై నవీన్,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుష్ప ఆహ్వానం మేరకు కాలేరు జై నవీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలేరు జై నవీన్ మాట్లాడుతూ...కాలేరు యమున బాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్టడీ మెటీరియల్ ను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూత నందించాలని ఉద్దేశంతో యమునా భాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్ ను గత ఐదు సంవత్సరాలుగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ విజయ్ కుమార్, స్కూల్ స్టాఫ్ సుజాత కళ్యాణి,అనిత,లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లేబర్ ఆఫీసర్ ఉన్నట్టా లేనట్టా.?

**లేబర్ కార్డుల రెన్యువల్ కోసం ఎదురుచూపులు..కొత్త కార్డుల మంజూరు దేవుడేరుగు..**

**అర్హత ఉండి కార్డులు పొందలేకపోతున్న భవన నిర్మాణ కార్మికులు..**

**కార్డులు రెన్యువల్ లేక ప్రభుత్వ సహాయం నష్టపోతున్న బాధితులు..సూర్యరేఖ స్పెషల్ స్టోరీ..**






**రామాయంపేట,జూన్13 (సూర్యరేఖ)** రామాయంపేట లేబర్ కార్యాలయం కేవలం చూడడానికి మాత్రమే కనబడుతుంది.లేబర్ ఆఫీసర్ ఎప్పుడు కూడా అందుబాటులో ఉండకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు కార్మికులకు గురవుతున్నారు. కొందరు భవన నిర్మాణ కార్మికులతో పాటు లేబర్ కార్డులు ఉన్నవారు రెన్యువల్ కోసం కార్యాలయం చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు.అలాగే కొత్త కార్డుల కోసం దరఖాస్తులు చేసుకునేవారు రోజుల తరబడి ఎదురుచూపులు చూస్తున్నారు.కార్డుల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకోవడంలో ఏవైనా అనుమానాలు ఉంటే వాటిని చెప్పడానికి కూడా కార్యాలయం ఖాళీగా ఉంటుంది.దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అత్యవసర సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం నుండి అందే సహాయం కూడా కార్మికులకు కాదని పరిస్థితి నెలకొంది.గతంలో కొందరు భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణించిన వారికి నేటి వరకు ప్రభుత్వ సహాయం అందని పరిస్థితి దాపురించింది.ఈ విషయంలో పూర్తిగా లేబర్ ఆఫీసర్ నిర్లక్ష్యం కారణమని కార్మికుల కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తూతూ మంత్రంగా వచ్చి ఒకటి రెండు గంటలు ఉండి వెళ్లిపోవడం పట్ల కార్మికులతో పాటు ప్రజల నుండి తీవ్ర అసహనం వ్యక్తం అవుతుంది.కార్మిక సంఘం నాయకులు సైతం ఈ విషయంలో పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం ఎన్నో మంచి పథకాలు ప్రవేశపెట్టిన వాటిని అమలు చేయడంలో స్థానిక లేబర్ ఆఫీసర్ పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది.నిత్యం ప్రమాదకర పరిస్థితులు పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు అర్హత ఉన్న కార్డులు ఇవ్వక పోవడంతో పాటు రెన్యువల్ చేయకపోవడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**-అందుబాటులో ఉండాలి..**

**సిఐటియు జిల్లా నాయకురాలు బాలమణి**

లేబర్ కార్మికుల విషయంలో స్థానిక లేబర్ ఆఫీసర్ ఎప్పుడు అందుబాటులో ఉండటం లేదు.దీంతో కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత వారితో పాటు కొత్త లేబర్ కార్డులు దరఖాస్తు చేసుకునే వారికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి మంచి పథకాలకు అర్హులైన కార్మికులు దూరమవుతున్నారు.ఈ విషయంలో త్వరలోనే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళనలు చేపడతాం..

# స్కూల్ బస్సులు,వ్యాన్ లపై రెండో రోజు ఉప్పల్ ఆర్టీఏ అధికారుల తనిఖీలు

**ఫిట్నెస్ లేని 45 వాహనాలను**

**సీజ్ చేసిన ఆర్టిఏ అధికారులు**






**ఉప్పల్,జూన్13( సూర్యరేఖ)** ఉప్పల్ బస్ డిపో వద్ద ఉప్పల్ ఆర్టీఏ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి అధ్వర్యంలో ఆర్టీఏ అధికారులు రెండవ రోజు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు.స్కూల్ బస్సులు,వ్యాన్ల ఫిట్నెస్, వాటి వాలిడిటీ,డ్రైవర్ అర్హత కలిగిన ఉన్నారా, ట్రాన్స్పోర్ట్ వాహనమేనా అని తనిఖీలు విస్తృతంగా చేపట్టారు.రెండు రోజులుగా సుమారు 45 వాహనాలను సీజ్ చేసినట్లు వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి తెలిపారు.ఫిట్నెస్ కోసం వాహనదారులకు గడువు ఇచ్చిన కూడా కొన్ని వాహనాలు ఫిట్నెస్ చేసుకోలేదు,వాటిని గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందని వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి పేర్కొన్నారు.స్కూల్ యాజమాన్యాలు తప్పకుండా స్కూల్ బస్సులకు ఫిట్నెస్ చేయించాలని సూచించారు.ఫిట్నెస్ లేని బస్సులు తిప్పడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.స్కూలు యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మెదక్ ఆర్డిఓ రమాదేవి...



**నిజాంపేట,జూన్13(సూర్యరేఖ)**మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో నూతన పోలింగ్ కేంద్రాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాపూర్ కె గ్రామంలో గతంలో ఒక పోలింగ్ కేంద్రం ఉండేదని ప్రస్తుతం 1200 పై చిలుకు ఓటర్ జనాభా ఉండటంతో ప్రజల సౌకర్యార్థం నూతనంగా 220/7ఏ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ఇమాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ దుర్ఘటన మాటలకందని విషాదాన్ని నింపింది..

**విమాన ప్రమాదం అత్యంత బాధాకరం..**

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి**




**రాజేంద్రనగర్,జూన్13(సూర్యరేఖ)** అహ్మదాబాద్ విమానం ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి ఆకాంక్షించారు.శుక్రవారం హైదర్ గూడ చౌరస్తాలో అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి దుర్ఘటనలు జరగడం చాలా దురదృష్టకరమని అన్నారు.265 మంది చనిపోవడం బాధాకరమని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కొమురయ్య,విజయ్ కుమార్,కిరణ్ చారి,నల్లింగ్ రమేష్,జి.రాజు,సోల్కర్ రెడ్డి,పి.వెంకట్ రెడ్డి ఎస్.వాసు శశికాంత్,శర్మ ఉమా సతీష్ శ్రీను విజయ్ స్వామి సాయి యాదవ్ శేఖర్ రెడ్డి,రాము,బిస భరత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రణాళికలో పురపాలక సంఘం మెరుగైన సేవలు..



**మందమర్రి,జూన్13(సూర్యరేఖ)** సుస్థిర పట్టణ అభివృద్ధి సాధనే లక్ష్యంగా మందమర్రి మున్సిపాలిటీలో వందరోజుల ప్రణాళికను పురపాలక సంఘం అమలు చేస్తూ మెరుగైన సేవలు అందిస్తుంది.ఒక చర్య – ఒక మార్పు అనే నినాదంతో ప్రజలే ముందు అనే విధానంలో భాగంగా రాష్ట్ర పురపాలక శాఖ ఆదేశాల మేరకు పట్టణ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. పురపాలక సంఘం ఈ మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు సారథ్యంలో పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్,గ్యారేజ్ లైన్,20వ వార్డులో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన,పిచ్చి మొక్కలు, గడ్డిని కటింగ్ మిషన్ తో తొలగించారు.ఇట్టి కార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వి.శ్యాంసుందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పడానికి ముందుకు రావాలి






## కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి

**కామారెడ్డి,జూన్13(సూర్యరేఖ)** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణరెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందజేస్తామని,ఇందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అధికారులు అందరూ కలిసి విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామని అన్నారు. పాఠశాల ఆవరణలో మౌలిక సదుపాయాలు త్రాగునీరు మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమం పెట్టడం సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పడానికి ముందుకు రావాలి విజ్ఞప్తి చేశారు.

# ప్రగతినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం





పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**ఉప్పల్,జూన్13 (సూర్యరేఖ)** ప్రగతినగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు.అనంతరం కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఎంతోమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాలను అధిరోహించారని ప్రభుత్వ పాఠశాలలను చిన్నగా చూడకుండా ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ఈ సంవత్సరం పదవ తరగతి, ఇంటర్,డిగ్రీల్లో ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్, ఆదర్శపాఠశాల చైర్‌పర్సన్ మెంబర్ అంబటి భాగ్యలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా





అధికారులతో డివిజన్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్ 13 (సూర్యరేఖ)** చర్లపల్లి డివిజన్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కుషాయిగూడ,వివిఎన్ రెడ్డినగర్ సాయికృష్ణఎంక్లేవ్,శివసాయినగర్,న్యూ వాసవి శివనగర్,వైష్ణవి ఎంక్లెవ్ సోనియాగాంధీనగర్, డీసీ.కాలనీ,చర్లపల్లి విలేజ్,బిఎన్ రెడ్డినగర్ లో మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులు,కాలనీల సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే దగ్గర వుండి పరిశీలించారు.పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కుషాయిగూడ లోని బస్తి దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయానికి రావాలని ఆదేశించారు.అంగడివాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ శ్రీనివాస రావు



**మెదక్,జూన్13(సూర్యరేఖ) :-** మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమను నూతన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు కోర్టు కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం జిల్లాలో నేరాల నమోదు,దర్యాప్తు,కోర్టు కేలండర్ నెంబర్,కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ,కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు.కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి సూచించారు.

## ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త జన్మదిన వేడుకలు..



**నిజాంపేట,జూన్13(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని లక్ష్మణ్ 33వ జన్మదిన వేడుకలను పార్టీలకు అతీతంగా గ్రామ నాయకులందరూ పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపురెడ్డి, కొమ్మాట సత్యనారాయణ, అబ్దుల్ అజీజ్,చల్మెటి నాగరాజు,రాములు గౌడ్, గరుగుల సుధాకర్, జాలపోచయ్య,వెంకట్ రెడ్డి,రంజిత్ గౌడ్ మల్లేశం మావురంరాజు ఫాజిల్ శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్,నాయిని మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా రాయికోడ్ మండలం హస్నాబాద్ కు చెందిన బోయిని శేఖర్ ముదిరాజ్




**అందోల్,జూన్13(సూర్య రేఖ)** తనపై నమ్మకంతో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా నియమించడం సంతోషంగా ఉందని బోయిని శేఖర్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ..యూనియన్ కు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించటం జరిగిందన్నారు.తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షునిగా అవకాశం ఇచ్చినందుకు యూనియన్ సభ్యులకు ఏ చిన్న సమస్య ఉన్న త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామన్నారు.అవసరమైతే ప్రతి మండలం నుంచి మండల అధ్యక్షులు,సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తాన్నారు.అలాగే ప్రతి ఒక్కరు మీటింగ్ హాజరై కొన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించి అక్రిడేషన్ కు సంబంధించి,కార్పొరేట్ ఫండ్,అలాగే ఎల్ఐసి పాలసీ వివిధ రకాల సౌకర్యాలు కల్పించబడునన్నారు.త్వరలోనే తేదీ నిర్ణయించి ప్రతి ఒక్కరికి యూనియన్ సభ్యులకు న్యాయం చేస్తామని అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు తేదీని ప్రకటించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరు పాత ఐడి కార్డులు తీసుకోని వారి ఆధార్ కార్డు తీసుకొని రావాలన్నారు.అన్ని జిల్లాల,మండల అధ్యక్షులు వారి మండలాల యూనియన్ సభ్యుల ఫోన్ నెంబర్లు,వారు చేస్తున్న పత్రిక పేరు రాసుకొని సమావేశం రోజు హాజరుకావాలన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బడిబాట




**తుర్కయంజాల్,జూన్13(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీలో శ్రీరామ్ నగర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను ఫ్రీ స్కూల్లో చేర్పించాలని అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ కళ్యాణి అంగన్వాడీ టీచర్ మేతరి స్వప్న,గర్భనీలు బాలింతలు తల్లులు చిన్నారులు ఆయమ్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి





అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

**నిజాంపేట,జూన్13(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు.ఈమేరకు చల్మెడ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి డి.రాధాకిషన్ హాజరై చిన్నారులచే అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో బడి ఈడు పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,అందుకోసం ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులతో కలిసి సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాంగని యాదగిరి,మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రమేష్,గ్రామ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి ప్రధానోపాధ్యాయులు పద్మారావు సతీష్ కుమార్ సాగరిక,ఉపాధ్యాయ సిబ్బంది మోహన్ మమత నవీన్ రత్నాకర్ జ్యోతిలక్ష్మి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఆధార్ కార్డులు,పాస్ బుక్కులు లైన్లో పెట్టి పడిగాపులు కాస్తున్న రైతులు





కాంగ్రెస్ అసమర్థ పాలనలో రైతులకు తప్పని తిప్పలు..
దేవర శ్రీనివాస్.

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్13(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అసమర్థ పాలనలో రైతులకు తిప్పలు తప్పడం లేదని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాయులు దేవర శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జగిత్యాల జిల్లాలోని ఓ గ్రామంలోని సహకార కేంద్రం వద్ద యూరియా కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్న రైతులు లైన్లో నిల్చునే ఓపిక లేక పాస్ బుక్కులు,ఆధార్ కార్డులు లైన్లో పెట్టి వేచి చూస్తున్న రైతుల స్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతుల దిన స్థితి చుస్తే కాంగ్రెస్ అసమర్థ పాలన తీరు తెన్నెలు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్లనే రైతులకు ఇన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని దేవర శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలన్నారు.

## కుషాయిగూడ కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి





జోనల్ కమిషనర్ ను కోరిన పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవి

**ఉప్పల్,జూన్ 13 (సూర్యరేఖ)** కుషాయిగూడలోని కూరగాయల మార్కెట్,కాంటాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో లింగోజీ గూడ చెర్లపల్లి,కాప్రా,ఉప్పల్ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖరరెడ్డి,బొంతు శ్రీదేవి స్వర్ణరాజు,శివమణి,, రజిత పరమేశ్వర్ రెడ్డి తదితరులు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. కాప్రా సర్కిల్ లోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్లో పైకప్పు మరమ్మత్తు పెయింటింగ్, అలాగే సిమెంట్ రోడ్డు పనులకు నిధులను కేటాయించాలని కోరారు. మార్కెట్లో వ్యాపారం చేసే వ్యాపారుల నుంచి నాకు అనేక వినతులు వచ్చాయని తెలిపారు. పైకప్పు పాడైందని వర్షాకాలంలో నీరు కారుతుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్ నిర్మించినప్పుడు చేసిన పెయింటింగ్ కూడా పాడైంది.అదేవిధంగా మార్కెట్లోని రోడ్లు చెడిపోవటం వల్ల వ్యాపారులకు, కొనుగోలు దారులకు అసౌకర్యం కలుగుతోంది. కూరగాయల మార్కెట్లో పైకప్పు మరమ్మత్తు, పెయింటింగ్ అలాగే సిమెంట్ రోడ్డు పనులకు తక్షణమే ఆమోదం తెలుపాలని కోరారు.

## ప్రమాదం..మాటలకందని విషాదం:

రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,జూన్13(సూర్యరేఖ)** ప్రస్తుతం ప్రపంచం మొత్తం అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదం గురించే మాట్లాడుకుంటున్నారు.ఇది మన దేశంలోనే పెద్ద దుర్ఘటన అని,ఇప్పటివరకు జరిగిన ఏ విమాన ప్రమాదంలో కూడా ఇంతమంది మరణించలేదు అని మాట్లాడుకుంటున్నారు.అయితే తాజాగా అహ్మదాబాద్ విమానం కుప్పకూలిపోయిన విషయం దేశవ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. తాజాగా అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంపై ఎంతోమంది సినీ సెలెబ్రిటీలు,రాజకీయ నాయకులు,బిజినెస్ మ్యాన్ లు స్పందించారు.ఇందులో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ ప్రమాదం గురించి మాట్లాడుతూ...అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదం గురించి చెప్పాలంటే మాటలు రావడం లేదు.కన్నీళ్లు రావడం లేదు.గొంతు పూడుకు పోయింది.ఈ వీడియో చూస్తేనే గుండె తరుక్కుపోతుంది.ఎంతోమంది కోటి ఆశలతో ఫ్లైట్ ఎక్కి గమ్యాన్ని చేరుతున్నాం అనుకున్నారు.ఎంతోమంది చిన్న పిల్లలు తల్లి ఒడిలో ఉన్న వాళ్లే ప్రపంచం కూడా తెలియని వాళ్ళు మరణించారు.చాలామంది యువత తమ కలలను సహకారం చేసుకోవడానికి ఆ ఫ్లైట్ ఎక్కారు కావచ్చు..ఎంతోమంది వృద్ధులు రిటైర్మెంట్లు తీసుకొని జీవిత చరమాంకంలో హ్యాపీగా గడపాలని ఎక్కడికైనా వెళ్తున్నారు కావచ్చు. మహిళలు వృద్ధులు,యువత,చిన్న పిల్లలు ఇలా ఎంతోమంది మరణించారు. అంతేకాదు అసలు విమాన ప్రమాదంతో సంబంధమే లేని మెడికల్ విద్యార్థులు కూడా ఈ ప్రమాదంలో మరణించారు. భోజనం చేస్తుండగా హఠాత్తుగా పిడుగు వచ్చి పడినట్టు విమానం కాలేజీపై కుప్పకూలడంతో విమాన ప్రమాదంతో సంబంధమే లేని మెడికోలు కూడా మరణించారు. ఈ శతాబ్దంలోనే ఈ ప్రమాదం పెద్దదని,ఇలాంటి ప్రమాదం మరోసారి రాకూడదని కోరుకుంటున్నాను.ఈ జాతీయ విపత్తులో ప్రతి ఒక్కరూ కేంద్రానికి బాసటగా నిలుద్దామంటూ పిలుపునిచ్చారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇక ఈ విమానంలో అన్ని మతాలకు సంబంధించి దేవున్ని నమ్మేవారు ఉండే ఉంటారు.కానీ ఆ దేవుడు వీరందరినీ ఎందుకు కాపాడలేకపోయారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎన్నికల వాగ్దానాలు.. వాగ్దానాలు గానే మిగిలిపోతున్నాయి... !

6 గ్యారంటీల అమలు ఎక్కడ..?
ఈ నెల 21,22 న సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్



**మంచిర్యాల,జూన్13(సూర్య రేఖ)** ఎన్నికల వాగ్దానాలు వాగ్దానాలు గానే మిగిలిపోతున్నాయని,6 గ్యాలంటీల అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఎం కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెల 21,22 న జరుగు సిపిఐ జిల్లా 4వ మహాసభల పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కలవేన శంకర్ మాట్లాడుతూ..ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతగా 4 వేలు పెన్షన్ ఇస్తామని,మహిళలకు మహాలక్ష్మి రూ.2500 ఇస్తామని,రైతు భరోసా 15 ఇస్తాం అన్న ఎన్నికల హామీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు.విద్య,వైద్యం పేదవారికి అందడం లేదని,ఇక్కడ సరైన సదుపాయాలు లేవని మాతో కాదంటూ హైదరాబాద్,వరంగల్ లాంటి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లినా అక్కడ కూడ సరైన వైద్యం అందటం లేదని మండిపడ్డారు.జిల్లాలో అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని,ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే వారందరి జీతభత్యాల విషయంలో అనేక సమస్యలు ఉన్నాయని,లేబర్ అధికారులు దృష్టి సారించాలని కోరారు.ఈ నెల 21,22 న జరగనున్న జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పాల్గొంటారని తెలిపారు.కార్మికులు,కర్షకులు మహాసభలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,మేకల దాసు,మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కలిందర్ అలీ ఖాన్,లింగం రవి,ఇప్పకయల లింగయ్య మిట్టపల్లి శ్రీనివాస్,మిరియాల రాజేశ్వరరావు,మిట్టపల్లి పౌలు,వనం సత్యనారాయణ,దొడ్డిపట్ల రవీందర్,పూజారి రామన్న,కొత్తపల్లి మహేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కూరగాయల మర్కెట్ లో అక్రమంగా సెటర్లు కేటాయించారు





బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన బ్లాక్ కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి,జూన్13 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయలు మార్కెట్ సెటర్లను అక్రమంగా అనర్హులకు,ఇష్టం వచ్చినట్టు కేటాయించారని బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ లో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ....సెటర్లను లాటరి పద్ధతి ద్వారా 25 మందికి కెటాయిస్తామన్నారు.కాని కొంత మంది లాలుచి పడి డబ్బులకు అమ్ముడుపోయి లాటరీ తీసే సమయములో అప్పటికప్పుడు కొంతమంది పేర్లు ఉన్న స్లిప్పులను కమీషనర్ కి ఇచ్చి చిట్టెలో ఉన్న పేర్లును ప్రకటించారు.ఈ వ్యవహారమంత,బెల్లంపల్లి మున్సిపల్ అధికారుల సమక్షములోనే జరిగినది.దీని వలన నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగింది.ఈ చిట్టిపై ఉన్న పేర్లు గతంలో కూరగాయల వ్యాపారం చేసుకున్న వారు ఉన్నారా.? అల్లం, వెల్లిపాయలు,కోళ్ళపాన్ టీలలు నడుపుతూ గత 40 సంవత్సరాల నుండి వ్యాపారం నిర్వహించేవారు. మీరు కేటాయించిన షెటర్లలో ఉన్నారా.!కాని కూరగాయల మర్కెట్ ను తీసివేసెట్టప్పుడు అర్హులైన వీరందరికి నూతనంగా నిర్మించే కూరగాయల మార్కెట్ భవనంలో వీరికి షెట్టర్లు ఇస్తామని లోపాయికారి ఒప్పందం చేసుకొని,నిజమైన లబ్ధిదారులకు షెటర్లు ఇవ్వకుండా అన్యాయం చేశారు.బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ నూతన షెటర్లు లాటరీ ద్వార కేటాయింపు విషయంలో లాటరీ తీసే సమయంలో వెనక వైపు నుండి దొంగ చిటీలు కూరగాయల వ్యాపారమునకు సంభంధం లేని వారి పేర్లు డ్రా పద్ధతి ద్వారా అక్రమంగా షాప్స్ కేటాయించిన స్లిప్ చిటి అందిందే సాక్షాలు,ఫోటో, విడియో,మా దగ్గర నిరూపించడానికి బలంగా ఉన్నాయి.ఈ షేటర్లు కేటాయింపు విషయంలో అవకతవకలకు పాలుపడిన వారిని వెంటనే సస్పెండ్ చేసి,అక్రమంగా కెటాయించిన వారి పేర్లను తొలగించి నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని లేనిపక్షంలో నిజమైన లబ్ధిదారులను,వ్యాపారస్తులు,ప్రజలను బెల్లంపల్లిలో పెద్దఎత్తున ఆందోలన చేస్తామని హెచ్చరించారు.అలాగే నిరాహారదీక్ష చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో వరద ముప్పు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు




ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు..
రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్13(సూర్య రేఖ)** రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రానున్న వర్షాకాలంలో బస్తీలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తోకల శ్రీనివాస్ రెడ్డి వివరించారు.శుక్రవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బంజారాకాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాలనీలో జలమండలి అధికారులు,పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు.రానున్న వర్షాకాలంలో ప్రజలు భూగర్భ డ్రైనేజీ లేకపోవడం అదే మట్టి రోడ్డు ఉండటంతో వరదనీరు చేరుకొని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ సమస్య చాలా రోజులుగా ఉందని గ్రహిస్తూ, కాలనీ డౌన్ లో ఉన్నందు వల్ల ఇక్కడ వరదనీరు చేరుకుంటున్నాయని,అదే విధంగా నూతన పైపులైన్ కూడా ఇక్కడ నివసిస్తున్న వారి ఇండ్లు డౌన్ లో ఉండటంతో కొన్ని వడిదుడుకులు ఉన్నాయని,దీనివల్ల సమస్యలు తలెత్తుతున్నాయని



వీలైనంత తొందరగా వరదనీరు మళ్లించే విధంగా వరదనీరు లైన్ నిర్మించడానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని జలమండలి అధికారులను ఆదేశించారు.మురద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మందుస్తుగా నాలాల్లో పూడిక,పైప్‌లైన్ల జామ్‌లను తొలగించాలని ఆదేశించారు.మ్యాన్‌హోల్ మూతలను తెరిచి ఉంచకూడదని,తెరిచి ఉన్న వాటిని వెంటనే మూసి వేయాలన్నారు.వర్షాకాలం ముగిసేంత వరకు అత్యవసరమైతే తప్ప ఎవరూ సెలవులు పెట్టకూడదని,ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు డీజీఎం రేణుక,సూపర్వైజర్ ప్రసాద్ జీహెచ్ ఎంసీ ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి చందు నాయక్,ఎల్వీ రెడ్డి,తలారి చిన్న,మన్మోహన్ రెడ్డి,శ్రీకాంత్ శంకర్, మధుసూదన్ రెడ్డి కృష్ణారెడ్డి జిహెచ్ఎంసి సిబ్బంది శేఖర్ రాకేష్ స్థానిక బస్తి మహిళలు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన స్నేహ మిత్ర డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు



**ఉప్పల్,జూన్13(సూర్యరేఖ)** సైనిక్ పూరిలోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఎమ్మెల్యేను స్నేహ మిత్ర డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గత 17 సంవత్సరాల నుండి ప్రవేటు ట్రాన్స్పోర్ట్ ఆటో,వ్యాన్లు నడుపుతున్నామని ఈ సంవత్సరం నుండి బస్సులలో వ్యాన్లలో పిల్లలను ఆటో,వ్యాన్ లో ఎక్కవద్దని మా బస్సులోనే రావాలని స్కూల్ యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారని,మాకు బ్రతకడానికి వేరే దారి లేదని వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్,ఆటో వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సంగపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు



**అందోల్,జూన్13(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ..రైతులు భూమియొక్క సమస్యలను దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు సమస్య పరిష్కారం చేస్తామని వారు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు తహసీల్దార్ ఆశాజ్యోతి,తహసీల్దార్ సిబ్బంది రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొని రైతులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తెస్తే సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..

ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలి.!
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి..
ప్రభుత్వ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి..
పాఠ్యపుస్తకాలలో మహనీయుల జీవిత చరిత్రను పొందుపరచాలి..
డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ డిమాండ్




**నిజాంపేట,జూన్13(సూర్యరేఖ)** నష్కల్ నిజాంపేట (మెదక్)విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను అందజేసి,కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం నిజాంపేట మండలంలోని నష్కల్ గ్రామంలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో విద్యా హక్కుల పరిరక్షణకై ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించి,విద్య హక్కు చట్టాన్ని అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థలలో కూడా పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాలని,ప్రభుత్వాన్ని కోరారు. పాఠ్యపుస్తకాలలో మహనీయుల జీవిత చరిత్రను పొందపరచాలని ప్రభుత్వ కళాశాలలో కూడా చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.విద్యారంగ సమస్యల సాధన కోసం డిబిఎఫ్ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సత్యంరెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో
రక్తదాన శిబిరం



**మంచిర్యాల,జూన్13(సూర్య రేఖ)** ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో రక్త దాతలు స్వచ్ఛంద సేవ సంస్థలు,యువకులు అధిక సంఖ్యలో రక్త దాన శిబిరంలో పాల్గొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుతం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు పూర్తిగా అట్టడుగు స్థాయికి చేరుకున్నాయని,రక్త నిలువలు అందక తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు,ప్రభుత్వ ఆసుపత్రి గర్భిణి స్త్రీలు డయాలసిస్ పేషెంట్లు ప్రాణాపాయ స్థితిలో అల్లాడుతున్నారని,రక్త దాతలు ముందుకు వచ్చి వారికి అండగా నిలచి వారి ప్రాణాలు కాపాడాలని కోరారు.

# సిద్దిపేటలో యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం



**సిద్దిపేట :** సిద్దిపేట లో శుక్రవారం జరిగిన యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గోన్నారు. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతు. మీరు నేను ఒక కుటుంబం మీరంతా నా ఆత్మీయ తమ్ముళు గులాబీ జెండా కోసం మి పటిమ పట్టుదలను నా గుండెల్లో పెట్టుకుంటా. సిద్ధిపేటలో పుట్టిన గులాబీ జెండా రజతోత్సవం జరుపుకుంది. రజతోత్సవానికి ప్రత్యేకంగా నిలువడానికి సిద్ధిపేట నుండి వరంగల్ వరకు పాదయాత్రగా వచ్చిన మీ అందరికి పేరు పేరున ధన్యవాదాలు. ఇంత సుదీర్ఘ పాదయాత్రను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి విజయవంతం చేసిన మీకు ఎం చేసిన తక్కువే. యువత వ్యసనాలకు బానిస అవ్వొద్దు. తల్లిదండుకు అండగా నిలవాలి. ప్రతి ఒక్కరు లైఫ్ లో సెటిల్ అయ్యి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలి ప్రతి మనిషి జీవితానికి దశ దిశను నిర్దారించే వయస్సు 25-50 ఏళ్ల మధ్య కాలం. ఈ సమయంలో ఎంత సమయం కష్టపడ్డావ్ అనేది బేరీజు వేసుకొని ప్రతి నిమిషం కష్టపడాలి. ఆన్లైన్ గేమ్స్ తో యువత జీవితాలు నాశనం చేసుకుంటుంది. యువత ఈ బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలి. పని చిన్నదా పెద్దదా అనేది ముఖ్యం కాదు.. ఎదో ఒక పని చేసి ముందు స్థిరపడండి. సమయం చాలా విలువైనది. ఏ వయస్సులో చెయ్యాల్సింది ఆ వయసులోనే చెయ్యాలి. పోయిన సమయం తిరిగి రాదు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగండి. మీలో ప్రతి ఒక్కరు ఒక్కో నాయకుడు కావాలి అందుకు నా వంతుగా ఎం చెయ్యాలో అది చేస్తా మద్యం, డ్రగ్స్ వ్యాసనాలకు తావు ఇవ్వకండి, నా టీం లో అటువంటి వ్యసనపరులకు స్థానం లేదు ఇంకో మూడేళ్ళలో వచ్చేది మళ్ళీ మన బీఆర్ఎస్ ప్రభుత్వమే. రేవంత్ పాలనలో ఏ ఒక్క స్కీం కూడా అమలు కావడం లేదు. రైతులను, ఉద్యోగులను, విద్యార్థులను, వృద్ధులను, యువతను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసాడు. ప్రజలకు పాలు ఏందో నీళ్లు ఏందో అర్థం అయ్యింది. వాళ్లే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

# అక్రిడేషన్ పాలసీకి ఇంత జాప్యమా?

వెంటనే ప్రకటించి అర్హులందరికీ వెంటనే కార్డులివ్వాలి

డబ్ల్యూజేఐ జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్

జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుస్తాం

పాత చట్టాలను సవరించాలి



**హైదరాబాద్:** తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విధివిధానాలను వెంటనే ప్రకటించి , అర్హులైన అందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్ , ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలపై ప్రధాని మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటేనే సమాజంలో వారిపట్ల గౌరవం పెరుగుతుందన్నారు. వారుదేశహితం కోసమే పని చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్నా సామాజిక అంశాల్లో జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో ఐక్యత లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత తదితర అంశాల్లో వెనకబడి జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని, దేశమంతా ఇదే స్థితి ఉందన్నారు. వారి పక్షాన పోరాడేందుకే వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఆవిష్కరించిందన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్ కు అనుబంధంగా పని చేస్తున్నామని, త్వరలో నేపాల్ కు కూడా విస్తరించబోతున్నట్లు వెల్లడించారు. నేడు విద్యా సదస్సు, పాత్రికేయులకు పురస్కారాలు జాతీయ విద్యావిధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమమే శుక్రవారం సభ ధ్యేయం




**కరీంనగర్ :** మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. 3 నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ ఈ పరీక్షలు చేయించుకుని, ఇక్కడ అందించే ఉచిత మందులు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమోదు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు. తద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను వివరిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. తానూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జన్మించానని తెలిపారు. శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని వెల్లడించారు. అనంతరం దుర్గమ్మ గడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కోడిగుడ్డు బిర్యానీతో మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, వైద్యాధికారులు సనా, సూపర్వైజర్ రేణుక, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 18 నుంచి సీపీగెట్ రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, :** రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) 2025 నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. మధ్యాహ్నం 3: 30 గంటలకు ఉన్నతవిద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ తదితరులు ఈ నోటిఫికేషన్ను విడుదల చేస్తారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం వంటి కోర్సుల్లోని సీట్లను సీపీగెట్ ద్వారా భర్తీచేస్తున్న విషయం తెలిసిందే. ఈ సారి కూడా సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను ఉస్మానియా యూనివర్సిటీకే అప్పగించారు. ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి సీపీగెట్ కన్వీనర్గా నియమితులయ్యారు.

**మూడు విడతల్లో..** పీజీ కోర్సుల్లోని సీట్లను ఈ సారి మూడు విడతల్లో భర్తీచేస్తారు. మొదటి విడత రిజిస్ట్రేషన్లు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు సీపీగెట్కు సంబంధించిన ఇన్ఫర్మేషన్ బ్రోచర్ను సైతం అధికారులు విడుదల చేస్తారు. ఇది వరకు వికలాంగులకు 30 సీట్లకు ఒక సీటును కేటాయించే వారు. కానిప్పుడు ఐదు శాతం రిజర్వేషన్ను వర్తింపజేయనున్నారు. ఉమ్మడి కోటా ప్రవేశాల గడువు ముగియడంతో 15 శాతం ఏపీ కోటా సీట్లకు కోతపడనుంది. ఇక నుంచి ఏపీ విద్యార్థులు నాన్లోకల్ కోటాలోనే సీట్లకు పోటీపడొచ్చు. రాష్ట్రవ్యాప్తంగా 8 వర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ కలుపుకుంటే మొత్తంగా 50 వేలకు పైగా సీట్లున్నాయి. వీటిలో ఏటా 22 నుంచి 23 వేలు మాత్రమే నిండుతున్నాయి. దాదాపు 27 వేల సీట్లున్నా విద్యార్థులుఎవరు చేరడంలేదు. దీంతో ఆయా సీట్లన్నీ ఖాళీగా ఉంటున్నాయి.

## గుడ్ మార్నింగ్ మణికొండకు వంద రోజులు పూర్తి..

మణికొండలో నేడు బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశం..

హాజరు కానున్న మాజీ మంత్రి సబితారెడ్డి,కార్తీక్ రెడ్డిలు

**రాజేంద్రనగర్,జూన్13(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని వంద రోజులుగా నిర్విరామంగా కొనసాగుతుందని,అనేక ప్రజా సమస్యలను వెలికి తీయడం జరిగిందని ఆ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం అల్కాపూర్ టౌన్ షిప్ ది సెలబ్రేషన్స్ హాల్కు మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,లు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలన్నారు.

## యువ రైతు దారుణ హత్య..



**రాజన్న సిరిసిల్ల,జూన్14 (సూర్యరేఖ)** యువ రైతును దారుణ హత్యకు గురైన ఘటన గంభీరావు పేట మండలం లింగన్న పేట గ్రామ శివారులో చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం లింగన్న పేట గ్రామానికి చెందిన మెండే సతీష్(33)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు తెలిపారు.సమచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి విచారణ ప్రారంభించారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లాలోని ప్రతి ఒక్కరికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**బెల్లంపల్లి,జూన్13(సూర్యరేఖ)** జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం నాయక్,జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి.చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి సి.సి.లు, ఎ.పి.ఎం.లు,ఆపరేటర్లతో న్యూఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వం చేపట్టిన న్యూఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో 15 సం?లపై బడిన 1 లక్షా 20 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 30 వేల 600 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ఎంపిక చేయడం జరిగింద ని తెలిపారు.జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసి 100 శాతం అక్షరాస్యత మండలంగా మార్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ యాప్ ద్వారా ఈ నెల 20వ తేదీ లోగా నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేయాలని,అక్షరాస్యులుగా మారిన వారికి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వయోజనులు చదువుకున్నట్లయితే పిల్లలకు విద్య అభ్యసించేందుకు ఆసక్తి పెరుగుతుందని,రైసింగ్ తెలంగాణ 2047లో భాగంగా న్యూఇండియా లిటరసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లక్ష్యాలను 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.విద్య బోధనలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు ఉల్లాస్ యాప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని,ఆ దిశగా సెర్ఫ్,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి అక్షరాస్యుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.

## దొంగలు దొంగలు కలిశారు దొంగ పిర్యాదులు చేశారు

తప్పుడు పిర్యాదులు చేయించిన వారిపై పరువు నష్టం దావా తప్పదు

నక్క రాజలింగును నిండా ముంచేందుకు కుట్రలు చేస్తున్న దోపిడీ దారులు

నిధుల దుర్వినియోగంలో క్రిమినల్ కేసులు తప్పవు

చట్టాలు దోపిడీ దారులకు చుట్టాలు కాదు

తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణ

**ధర్మపురి/బుగ్గారం :** ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకున్న దొంగలు అంతా కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో దొంగ పిర్యాదులు చేయించారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత వృద్ధుడు నక్క రాజలింగు కు మద్యం త్రాగించి, మాయ మాటలు చెప్పి తప్పుడు, అసత్యపు ఆరోపణలతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనపై పిర్యాదు చేయించారని ఆయన వివరించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం, భూ కబ్జాలు, అక్రమ కట్టడాలు, ఇతర అవినీతి, అక్రమాలను బయట పెట్టినందుకే కుట్ర పూరితంగా తనపై తప్పుడు ఆరోపణలతో నక్క రాజలింగును పావుగా వాడుకుంటున్నారని అన్నారు.

# రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక

## శూర్పణఖగా రకుల్!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మీదునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ?ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా!

రామాయణ్..

ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి- మహేశ్‌బాబు (%ూవీదీ%29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.

# ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నా..



దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. ' కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది. అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. ' హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హౌటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు.

# కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా



చిత్రం ప్రీ రిలీజ్ తాజాగా వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ.. ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.

# మూడు రోజుల ముందే ఇలా జరిగిందేంటి?



ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా టీజర్.. ఈ నెల 16న రిలీజ్ చేస్తామని కొన్నిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో అభిమానులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో అనుకోనిది జరిగింది. ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అలెర్ట్ అయిపోయింది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే అనౌన్స్ చేశారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశాడు. తమన్ సంగీతమందించాడు. ఇప్పటికే చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో రాబోయే టీజర్‌తో మూవీ కంటెంట్ ఏంటనేది క్లారిటీ వస్తుంది




# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,